కాంట్రాక్ట్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా సంక్షేమ అధికారి అన్నపూర్ణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, వికలాంగుల , వయోవృద్ధుల శాఖ, యాదాద్రి భువనగిరి జిల్లావారు స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీ, భువనగిరిలో కాంట్రాక్ట్ ప్రతిపదికన (5) ఆయా ఉద్యోగాలను భర్తీ చేయుటకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ఆఫ్ లైన్ దరఖాస్తులను కోరుతున్నట్టు జిల్లా సంక్షేమ అధికారి అన్నపూర్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకటించిన ఉద్యోగాలను దరఖాస్తు చేయగోరే అభ్యర్థులు అర్హత నియమావళి, నిర్ణీత దరఖాస్తు ఫారానికై https://yadadri.telangana.gov.in వెబ్ సైట్ నందు దరఖాస్తులను పొందాలని కోరారు. ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం జిల్లా సంక్షేమ కార్యాలయం, మహిళా శిశు సంక్షేమ శాఖ, కలక్టరేట్ కార్యాలయంలో సంప్రదించగలరని పేర్కొన్నారు.

1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ రీజియన్

శుక్రవారం | డిసెంబర్ 29, 2023 | www.navatelangana.com

ఇన్సూరెన్స్ కార్డులు అందజేత

నవతెలంగాణ-మోతే



రాంకో సిమెంట్‌వారి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో తాపీ మేస్త్రీలకు ఇన్సూరెన్స్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా టెక్నికల్ ఇంజనీర్ బాలకృష్ణ మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కార్డులు ఉన్నా మేస్త్రీలకు హాస్పటల్ ఖర్చులకు గాను 25 వేల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు ప్రమాదవశాత్తు మరణిస్తే లక్ష రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల డీలర్ పుత్తూరు గణేష్ సేల్స్ అధికారి శంకర్ గోపికృష్ణ కార్మికుల పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీల హామీని వెంటనే అమలు చేయాలి

- రుణమాఫీ పూర్తిస్థాయి లో చేసి రైతన్నని ఆదుకోవాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను పగడ్బందీగా అమలు చేయాలని, దరఖాస్తులకే పరిమితం కాకూడదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. పార్లమెంట్ లో బిజెపి ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాగా లేదన్నారు. ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేసి బిల్లులను పాస్ చేసుకోవడం దురదృష్ట కరమన్నారు. ఈ ఘటన ఎమర్జెన్సీ తలపించే విధంగా ఉందన్నారు. పార్లమెంట్ లోకి కొద్దిమంది అక్రమంగా ప్రవేశించి పొగ గొట్టాలు వేయడం అంటే దేశ రక్షణ ఎలా ఉందో దీన్ని బట్టి అర్థం అవుతుందన్నారు. పార్లమెంటుకే రక్షణ కరువైన పరిస్థితుల్లో దేశ ప్రజలకు రక్షణ ఎలా కల్పిస్తారో బిజెపి నేతలు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చ గొట్టి బిజెపి ప్రభుత్వం కాలం గడుపుతుందని విమర్శించారు. దేశ ప్రజలు చైతన్య వంతులు అని వచ్చే ఎన్నికల్లో బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించడం ఖాయమన్నారు. బిజెపి అనుసరిస్తున్నప్రజా వ్యతిరేక,మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా దేశంలో ఉన్న ప్రజాస్వామిక వాదులు, సెక్యులర్ శక్తులను కలుపుకొని ఎన్నికల్లో పనిచేస్తామన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరి రావు, మట్టిపల్లి సైదులు,కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, చిన్నపంగ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.


పాత.. కొత్తల మధ్య ముదిరిన వివాదం

- ప్రజాపాలన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతల తోపులాట
- దరఖాస్తు ఇవ్వకుండానే వెనుతిరిగిన ప్రజలు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం గురువారం నుండి ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో రసా భాసాగా మారింది. పట్టణంలోని 20వ వార్డు, పెద్ద బండ పరిధిలో అదేవిధంగా మిర్యాలగూడ రోడ్డులోని 5వ వార్డులో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాత, కొత్త వర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది.తాజాగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన 20వ వార్డు కౌన్సిలర్ గోగు శ్రీనివాస్, 5వ వార్డ్ కౌన్సిలర్ పున్న గణేష్ లు ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని అధికారులకు అందిస్తూ ఉండగా పార్టీలోకి కొత్తగా వచ్చిన మీ పెత్తనం ఏంటని కాంగ్రెస్ పార్టీలోకి కొత్తగా వచ్చిన ఇద్దరి కౌన్సిలర్లతో పాత కాంగ్రెస్ నేతలు వాగ్వాదానికి దిగారు.వార్డ్ ప్రజలకు దరఖాస్తు మీరు ఎందుకు చేస్తున్నారు. మేము దగ్గరుండి కోమటిరెడ్డిని గెలిపించుకున్నాం. కార్యకర్తలకు ప్రజా పాలన దరఖాస్తు ఏలా నింపాలో మేమే చెబుతాము. నువ్వు చెప్పడం ఏందీ. బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు డబల్ బెడ్ రూమ్ ఇల్లు రానియకుండా చేసినవ్. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి మాకు డబల్ బెండ్డురూం రానీయకుండా చేస్తావా అని వాగ్వాదం చేశారు. కాంగ్రెస్ నేతల గొడవతో దరఖాస్తు ఇవ్వకుండానే చేసేదేమి లేక ప్రజలు వెనుతిరిగారు.రెండు వార్డులలో కూడా ఇద్దరు కౌన్సిలర్లకు ఇదే చేదు అనుభవం ఎదురయింది.



హస్తంకు కలిసొచ్చిన 2023

- జిల్లాలో 11 అసెంబ్లీ స్థానాలు హస్తగతం
- మొదటిసారిగా రెండు మంత్రి పదవులు
- ఒక స్థానంతో సరిపెట్టుకున్న గులాబీ పార్టీ
- ఉనికి చాటని బీజేపీ
- ప్రజా పోరాటాలతో వామపక్షాలు

ఇయర్ రౌండప్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఓడలు బండ్లు అవుతాయి.. బండ్లు ఓడలవుతాయి.. అనే నానుడి మాటకు తీసిపోనిదిగా ఉమ్మడి నల్గొండ జిల్లా నిలిచింది. రాజకీయ చైతన్యానికి మారుపేరుగా నిలిచిన ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రజలు ఎప్పటికప్పుడు విలక్షణకరమైన తీర్పులు ఇస్తున్నారు. గులాబీకి కంచుకోటగా ఉన్న ఉమ్మడి నల్గొండ జిల్లా 2023 హస్తం పార్టీకి కలిసి వచ్చింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 స్థానాల్లో 11 అసెంబ్లీ స్థానాలను గెలిచి కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది. సూర్యాపేట ఒక స్థానంతో గులాబీ పార్టీ సరిపెట్టుకుంది. ఎన్నో ఏళ్లుగా జిల్లాలో పట్టు సాధించాలని ఎదురుచూస్తున్న కమలం పార్టీకి మళ్లీ నిరాశే ఎదురైంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 11 స్థానాలు పోటీ చేసిన బిజెపి ఒక స్థానంలో కూడా డిపాజిట్లు సంపాదించుకోలేకపోయింది. బడుగు బలహీన నినాదంతో ముందుకు వచ్చిన బహుజన సమాజ్ పార్టీ తమ ప్రభావాన్ని చూపించలేకపోయింది. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న వామపక్షాలు ప్రజా పోరాటాలను మరింత ఉధృతం చేస్తూ ప్రజల్లో వెళ్తున్నారు. ఈ ఏడాది హస్తం పార్టీకి రాజకీయంగా ఎంతో కలిసి వచ్చింది. అధిక స్థానాలు గెలుపొందడంతోపాటు ప్రభుత్వం ఏర్పాట్లు ఉమ్మడి నల్గొండ జిల్లా కీలకంగా మారడంతో రెండు మంత్రి పదవులు వరించాయి. ఆ పార్టీ చరిత్రలో లేని విధంగా ఇద్దరు సీనియర్ నాయకులకు కీలకమైన మంత్రి పదవులు అప్పగించారు.వీరు ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు.

గులాబీ పార్టీకి ఈ ఏడాది నిరాశే

2018 ఎన్నికల్లో పది స్థానాల్లో గెలుపొంది సత్తా చాటిన గులాబీ పార్టీ 2023 నాటికి ఉమ్మడి నల్గొండ జిల్లా గులాబీ మయంగా మారింది. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఒకరు అభివృద్ధి పేరుతో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ పార్టీలో చేరారు మరొకరు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపిలో చేరి ఉప ఎన్నికల్లో పోటీ గులాబీ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లా గులాబీ మయంగా మారింది. డిసెంబర్ వరకు గులాబీకి అండగా నిలిచిన ఉమ్మడి జిల్లా ప్రజలు డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పించారు. ఏకంగా 11 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచి చరిత్ర తిరిగి రాసింది. కేవలం మంత్రి జగదీశ్ రెడ్డి సూర్యాపేటలో గెలిచి తన స్థానాన్ని పదిలంగా పెట్టుకున్నారు. ఏదేమైనప్పటికీ పది సంవత్సరాలపాటు ఉమ్మడి జిల్లాలో అధికారాన్ని చలాయించిన గులాబీ పార్టీకి 2023 తీవ్ర నిరాశానికి కలిగించింది.

ఎన్నడూ లేని విధంగా రెండు మంత్రి పదవులు

ఉమ్మడి నల్గొండ జిల్లా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా నిలిచింది. 12 స్థానాలలో 11 స్థానాన్ని గెలిచి సత్తా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలిచేందుకు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కుందూరు జానారెడ్డిలు సమన్వయంతో కృషి చేశారు. గెలిచిన అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు 30 నుంచి 60 వేల ఓట్ల మెజార్టీ వచ్చింది. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గెలిచిన అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ రావడంతో జిల్లాకు చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలకు మంత్రి పదవులు వరించాయి. ఉత్తమ్‌కుమార్ రెడ్డి నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్లు భవనాలు సినిమాటో గ్రాఫి శాఖల మంత్రులుగా వ్యవహరిస్తున్నారు. దీనికి తోడు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ చీఫ్ విప్ పదవి లభించింది. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు ప్రోమోట్ స్పీకర్ పదవీ వరించింది.

ఆరుగురు అసెంబ్లీకి కొత్త ఎమ్మెల్యేలు

ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ఆరుగురు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి కొత్తగా అడుగు పెట్టారు. ఇందులో అత్యధికంగా యువ ఎమ్మెల్యేలు ఉండటం విశేషం. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు ఉన్నారు. వీరు మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. విరుతోపాటు నకిరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రెండోసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్లారు. అత్యధికంగా ఎమ్మెల్యేగా గెలిచిన ఉత్త%శీ% కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రులుగా ఉన్నారు.

ఉనికిచాటాని బిజెపి, బీఎస్పీ

ఎప్పటినుంచో జిల్లాలో పట్టు సాధించాలని ఎదురుచూస్తున్న బిజెపి 2023లో జరిగిన ఎన్నికల్లో కూడా ఉనికిని చాటలేకపోయింది ఉమ్మడి జిల్లాలోని 11 స్థానాలలో బిజెపి పోటీ చేయగా కోదాడలో పొత్తులో భాగంగా జనసేన పార్టీ పోటీ చేసింది. 12 స్థానాలు కూడా బిజెపి కనీసం డిపాజిట్లు సాధించలేకపోయింది. ప్రధానంగా ఎన్నో ఆశలు పెట్టుకున్న సూర్యాపేట మునుగోడు నల్గొండ, భువనగిరి నియోజకవర్గాలలో ఆ పార్టీ అభ్యర్థులు పెద్దగా ఓట్లు సాధించలేకపోయారు. ఆ పార్టీ అభ్యర్థుల తరవున ఆ పార్టీ జాతీయ నాయకులు అమీత్ షా, జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు విస్తృత ప్రచారం చేశారు .అంతకుముందు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఇతర రాష్ట్రాలకు చెందిన ఎమ్మెల్యేను ఇన్చార్జిగా పెట్టి కార్యకర్తలను నాయకులను సమన్వయంపర్చడంతో పాటు పోల్ మేనేజ్మెంట్ చేయడంలో కీలకంగా వ్యవహరించారు అయినప్పటికీ ఆశించిన స్థాయిలో ఓట్లు రాలేదు. అదేవిధంగా బడుగు బలహీన నినాదంతో ముందుకు వచ్చిన బీఎస్పీ ఎన్నికల్లో అంత ప్రభావం చూపించలేకపోయింది. ఉమ్మడి జిల్లాలో అత్యధిక స్థానాలు పోటీ చేసినప్పటికీ ఎక్కడ కూడా డిపాజిట్లు రాలేదు. దీంతో ఆ పార్టీ కూడా నిరాశే ఎదురైంది.

ప్రజా పోరాటాలలో వామపక్షాలు

ప్రజల కోసం పనిచేస్తున్న వామపక్ష పార్టీలు ప్రజా పోరాటాలు చేస్తూ ముందుకు వెళుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టుతూ గ్రామీణ, మండల,జిల్లా స్థాయిలో ఉద్యమాలు చేస్తూ ప్రజల చైతన్యం తీసుకొస్తున్నారు. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుల విషయంలో టిఆర్ఎస్ కాంగ్రెస్లో మోసం చేసిన సీపీఐ(ఎం) ఒంటరిగా పోటీ చేసి మెరుగైన ఓట్లును సాధించింది. కాంగ్రెస్ పొత్తు పెట్టుకున్న సీపీఐ జిల్లాలో ఎక్కడ కూడా పోటీ చేయలేదు అన్నీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు తెలిపారు.

పార్లమెంటుకు పైరవీలు

- బీఆర్ఎస్‌లో తీవ్ర పోటీ..
- నల్లగొండ ఎంపీ టికెట్ కోసం ముగ్గురు ప్రయత్నాలు..?

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

పార్లమెంట్ ఎన్నికలు ఇంకా నాలుగైదు నెలల సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచే ఆశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. నల్లగొండ ఎంపీ టికెట్ కోసం బీఆర్ఎస్ పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. పార్టీ అధిష్టానానికి తమ మనసులో మాట కూడా చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేకే టికెట్ కేటాయించడంతో ఎంపీ స్థానానికి అవకాశం కల్పిస్తామని అధిష్టానం హామీ ఇవ్వడంతో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన తనయుడు గుత్తా అమిత్ ను బరిలో దించే యోచనలో ఉన్నారు. కాగా, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి కూడా అసెంబ్లీ టికెట్ ఆశించినా రాకపోవడంతో ఎంపీ సీటుపై ఆశలు పెట్టుకున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, చిట్యాల పీఏసీఎస్ చైర్మెన్ సుంకరి మల్లేష్ గౌడ్ ఎంపీ టికెట్ కోసం ప్రయత్నాలు మొదలెట్టారు. ఈ ముగ్గురిలో బీఆర్ఎస్ అధిష్టానం ఎవరికి ఎంపీ టికెట్ కేటాయిస్తుందో వేచి చూడాలి.



అమిత్ కోసం గుత్తా ప్రయత్నాలు..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. అందులో ఒకటి నల్లగొండ మరొకటి భువనగిరి. ఈ రెండింటిలో ప్రస్తుతం నల్గొండ పార్లమెంటు స్థానానికి బీఆర్ఎస్ నాయకులు పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. అధిష్టానానికి తమ మనసులో మాట కూడా చెప్పారని సమాచారం. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కూడా మునుగోడు లేదా నల్లగొండ నియోజక వర్గాల నుంచి పోటీ చేసేందుకు ఆసక్తికరపరిచారు. అంతేకాకుండా ఎంపీ టికెట్ ఇచ్చినా పోటీ చేస్తానని గతంలో ఆయన తన మనసులో మాట బయటపెట్టారు. అయితే సిట్టింగ్ అభ్యర్థులకు సీటు కేటాయించడంతో ఆయనకు టికెట్ రాలేదు.పార్టీ అధిష్టానం పార్లమెంటు ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఎలాగైనా ఈసారి తన కుమారుడిని పోటీ చేయించి ప్రజా ప్రతినిధిగా చూడాలని సుఖేందర్ రెడ్డి గట్టి పట్టుదలతో ఉన్నారు.

గుత్తా సుఖేందర్ రెడ్డి కొడుకుగా అమిత్ అందరికీ సుపరిచితుడే. ఈ జిల్లాలో సీనియర్ నాయకుడిగా గుత్తా కు పేరుంది. స్వయంగా కేసీఆర్. కేటీఆర్ లతో అత్యంత చనువు ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అంతేకాకుండా సుమారు 30 ఏళ్లుగా కేసీఆర్ తో కలిసి పనిచేశారు. ఈ నేపథ్యంలో అమిత్ కు టికెట్ తెప్పించుకోవడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చని సమాచారం.

పోటీలో చాడ..

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన 2001 నుంచి పార్టీకి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తల పనిచేస్తూ వస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అధిష్టానం తనకు ఏ పని అప్పగించినా తూచా తప్పకుండా పనిచేస్తూ అందరి మన్ననలు పొందిన నాయకుడు. 2014 నుంచి నల్లగొండ శాసనసభకు పోటీ చేయాలని పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకుంటూనే ఉన్నాడు. కానీ ఆయనకు ఎమ్మెల్యే టికెట్ రాలేదు. రెండు సార్లు ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ పదవి కట్టబెడతారని అప్పట్లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. చివరికి అది కూడా లేకుండా పోయింది. గత ఎన్నికల్లో నల్లగొండ శాసనసభకు టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని ప్రకటించడంతో రాష్ట్ర నాయకత్వం కిషన్ రెడ్డితో సంప్రదింపులు జరిపి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చి పార్టీ కోసం పనిచేసేలా చేశారు. పార్టీ ఇచ్చిన హామీ మేరకు తనకు ఎంపీ టికెట్ కావాలని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు చెప్పినట్లు తెలుస్తోంది. జిల్లాలో కూడా కిషన్ రెడ్డికి అందరితో మంచి సంబంధాలే ఉన్నాయి. అజాతశత్రువుగా పేరుంది. అంతేకాకుండా నేరుగా కేసీఆర్ , కేటీఆర్ వద్దకు వెళ్లి మాట్లాడే చనువు కూడా ఉంది. వారితో పాటు గత ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన ఎస్ నిరంజన్ రెడ్డి తో బంధుత్వం కూడా ఉన్నట్లు తెలుస్తుంది. అందుకే 23 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేసిన చాడాకు ఇప్పటికైనా పార్టీ గుర్తిస్తుందా లేదా వేచి చూడాల్సిందే.

అవకాశం కల్పించాలంటున్న సుంకరి..

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్యాల పీఏసీఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, జిల్లా డీసీసీబీ చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఆ పదవి కోసం పోటీపడ్డారు. కానీ పార్టీ అధిష్టానం అనేక కోణాల్లో ఆలోచించి మల్లేష్ గౌడ్ ను బుజ్జగించి వేరే వాళ్లకు ఆ పదవిని కట్టబెట్టారు. ఆ తర్వాత కార్పొరేషన్ పదవుల కోసం కూడా ప్రయత్నించినట్లు సమాచారం. అయినా అవి దక్కకపోయినా పార్టీకి నిబద్ధత గల కార్యకర్తగా గత ఎన్నికల సందర్భంగా, అంతకుముందు పార్టీ అప్పగించిన పనిని చిత్తశుద్ధితో చేసిన విషయం తెలిసిందే. అయితే త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని పార్టీ ఆది స్థానానికి విన్నవించినట్లు సమాచారం. జిల్లాలో బలమైన సామాజిక వర్గం కలిగిన బీసీలకు ఈసారి ఎలాగైనా టికెట్ ఇచ్చి గుర్తించాలని ఆయన విన్నవిస్తున్నారు. మల్లేష్ గౌడ్ గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు డీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సందర్భంలోనే నాటి కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు, ఇప్పటి బీఆర్ఎస్ నేత కే.కేశవరావు తో దగ్గరి సంబంధాలు ఉన్నాయి. వారితోపాటు పార్టీలో ఉన్న ముఖ్య నాయకులు అందరితో కూడా చనువు ఉందని, వారి ద్వారా టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఈ ముగ్గురు నేతలు టికెట్ కోసం సీరియస్ గానే ప్రయత్నం చేస్తున్నారు పార్టీ ఎవరిని గుర్తించి ఎవరి మెడలో దండ వేస్తుందో వేచి చూద్దాం

25 కేజీల గంజాయి పట్టివేత

- ఇద్దరు నిందితుల అరెస్ట్,
- రెండు కార్లు సీజ్,
- వివరాలు వెల్లడించిన అదనపు ఎస్పీ నాగేశ్వరరావు



నవతెలంగాణ-సూర్యాపేట

అక్రమంగా తరలిస్తున్న 25 కేజీల గంజాయిని పట్టుకొని ఇద్దరిని అరెస్ట్ చేసిన సంఘటన జిల్లా కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది.జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు వివరాలను వెల్లడించారు. నాగుర్‌కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండలం, వటవర్లపల్లి గ్రామానికి చెందిన చారగొండ ప్రకాష్, మిర్యాలగూడ లోని శాంతినగర్ కు చెందిన తాళ్ల సుమంత్ లు గత ఐదు సంవత్సరాలుగా స్నేహితులు గా కలిసి మెలసి ఉంటున్నారు.ఈ క్రమంలో వారికి గంజాయి పండించి అమ్ముకుంటే ఆర్థికంగా స్థిర పడవచ్చనే దుర్బుద్ధి పుట్టింది.వెంటనే ఇరువురు కలిసి గంజాయి పండించారు. పండిన పంటను హైదరాబాద్ లో విక్రయించాలని భావించారు. ఇందులో భాగంగా సుమంత్ 27 వ తేదీన ప్రకాష్ కు చెందిన వటవర్లపల్లి గ్రామానికి వెళ్లి కారులో గంజాయి ని తీసుకొని తన అత్తగారు ఊరైన సూర్యాపేట కు వచ్చారు. కాగా హైదరాబాద్ లో ఉండే తన స్నేహితుడైన భార్గవ్ రామ్ కి సుమంత్ ఫోన్ చేసి గంజాయి ఉందని సూర్యాపేటకు రావాలని కోరాడు.దీంతో భార్గవ రామ్ గురువారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ పార్క్ వద్దకు చేరుకున్నాడు.ఇక్కడ అనుమానంగా సంచరిస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో కారు లో ఉన్న 25 కేజీల గంజాయి లభించింది. వెంటనే సుమంత్, ప్రకాష్‌లను అదుపులోకి తీసుకోగా భార్గవ రామ్ అనే నిందితుడు పరారైయ్యాడని అదనపు ఎస్పీ తెలిపారు.వారి నుండి 25 కేజీల గంజాయి తో పాటు రెండు కార్ల ను సీజ్ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంజాయి ఉత్పత్తి చేసినా, సరఫరా చేసినా, వినియోగించిన నేరం అని హెచ్చరించారు. నేరానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఎస్పీ రాహుల్ హెగ్డే అధ్వర్యంలో గంజాయి నిర్మూలన కోసం జిల్లా సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కేసులో భగా పనిచేసిన సిఐ రాజశేఖర్,సీసీఎస్ ఇన్స్పెక్టర్ నాగార్జున,యస్సై లు సైదులు, రవీందర్,సీసీఎస్ సిబ్బందికి, పట్టణ క్రైమ్ సిబ్బంది కి రివార్డ్ అందిస్తామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ రాజశేఖర్,యస్సై రవీందర్, సిబ్బంది కృష్ణ, కర్ణాకర్, సైదులు పాల్గొన్నారు.

రైతు సంఘాల బలోపేతానికి కృషి జరగాలి

- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రైతు సంఘాల బలోపేతానికి మరింత కృషి జరగాలని రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గురువారం సోమేశ్వర రైతు సంఘం 8వ వార్షికోత్సవ సంఘం సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. బీర్ల ఐలయ్య సంఘం సభ్యులకు శుభాకాంక్షలు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమల్ల అశోక్,కులనుపాక గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి,సంగం నాయకులు రాములు, రమేష్, వెంకట్ రెడ్డి, డాక్టర్ రమేష్ రైతు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | డిసెంబర్ 29. 2023 | www.navatelangana.com

పస్య వెంకటరెడ్డి మృతి సీపీఐకి తీరని లోటు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పర్స్య వెంకటరెడ్డి మృతి సీపీఐకి తీరంలోని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు గురువారం వెంకటరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు సిపిఐ పార్టీఅభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు పోకల వెంకటేశ్వర్లు మండవ వెంకటేశ్వర్లు కంబాల శ్రీనివాస్ దేవర మల్లేశ్వరి పట్టణ పార్టీ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-గరిడేపల్లి

బీటీరోడ్డు వేయాలని కోరుతూ మండల పరిధిలో అబ్బిరెడ్డి గూడెం గ్రామం లో ప్రజా పాలన కి వచ్చిన అధికారులకు సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ గరిడేపల్లి మండలం కేంద్రం నుండి లక్ష్మి పురం గ్రామం వరకుబీటీరోడ్డుమళ్లీ వేయించాలని కోరారు. కోదాడ మిర్యాలగూడ మెయిన్ రోడ్డు ఉన్న లెవన్‌కేవీ విద్యుత్ వైర్లు ఇండ్ల మీద నుండి వెళుతున్నాయని వాటివల్ల ప్రమాదాలుజరుగుతున్నాయన్నారు. అని వాటి దాన్ని తొలగించాలని , ప్రజా పాలన లో ప్రజా సమస్య లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ వనజ ఇరిగేషన్ డి ఇ శ్రీనివాస్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సర్పంచ్ చిలక కాషాయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన

- గ్రామ సభలో మొదటి రోజు 32 దరఖాస్తులు స్వీకరణ
- జిరాక్స్ కాపీలు, ఫొటోలు లేక దరఖాస్తుదారుల ఇక్కట్లున

వతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి....

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పరిపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముఖ్యంగా మండలంలోని మారుమూల తండాల్లో అధికారులు ఉదయమే ఆయా గ్రామాలకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు కావాలంటే ప్రభుత్వం ఇచ్చిన దరఖాస్తులను పూర్తి చేసి ఇవ్వాలని తెలిపారు.దీంతో హాజరైన లబ్ధిదారులకు దరఖాస్తులను పంపిణీ చేశారు.దరఖాస్తు ఫారాలకు ఆధార్ కార్డు. రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులు జతచేయాలని అధికారులు తెలిపారు.రెండు రోజుల ముందే దరఖాస్తులు ఇస్తే వాటికి కావలసిన ధ్రువపత్రాలతో పాటు ఫొటో కూడా జత చేసి ఇచ్చేవారమని ఇదే రోజు వచ్చి దరఖాస్తులను నింపి ఇవ్వాలి అంటే ఎట్లా సాధ్యమవుతుందని లబ్ధిదారులు అధికారులను ప్రశ్నించారు.దీంతో అధికారులు పూర్తి చేసిన దరఖాస్తులను 6 తేదీ లోపు అధికారులకు అందజేయాలని కోరారు.ఈ మేరకు గురువారం ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్, తహసీల్దార్ యాదగిరి రెడ్డిలు టీం లీడర్లుగా ఉండి నిర్దేశించిన గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ఆరు గ్యారెంటీ లపై ప్రజలకు అవగాహన కల్పించారు.మండల పరిధిలోని భాయ్ తండా (1) దేవుని గుట్ట తండా(3) కాశి తండా (8). సింగారం తండా (20) లలో గ్రామసభలు ఏర్పాటు చేసి మొత్తంగా 32 దరఖాస్తుల స్వీకరించారు. అంతేగాక ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీ లపై అవగాహన కల్పించి దరఖాస్తులను ఏ విధంగా పూర్తిచేయాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు రవీందర్ రెడ్డి, మహమూద్ ఆలీ, హెచ్ ఈ ఓ సముద్రాల సూరి పంచాయతీ కార్యదర్శిలు నజీర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అభయహస్తాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ ప్రారంభంలో మాజీమంత్రి దామోదర్ రెడ్డి

సూర్యాపేట : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అభయ హస్తాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.గురువారం స్థానిక 34 వ వార్డ్ లో ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క అర్హత కలిగిన వారు తమకి కేటాయించిన తేదీ రోజున కేంద్రంలో అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు.ప్రతి ఒక్కరు కూడా అవసరమైన పత్రాలను దరఖాస్తు కు జాతచెయ్యాలని సూచించారు.ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ ఉండాలని కోరారు. ఫ్రీ సిలిండర్ కోసం గ్యాస్ బుక్, 200 యూనిట్లు ఫ్రీ కరెంట్ కోసం మీటర్ కనెక్షన్ నంబర్/కరెంటు బిల్లు, కొత్తగా వికలాంగుల పెన్షన్ కోసం సదరం సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు.దరఖాస్తు చెయ్యడానికి వచ్చిన వారికి తగిన సౌకర్యాలు కల్పించాలి అని అధికారులకు సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పథకం అందేలా సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేనారెడ్డి, కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్, అంజాద్ అలీ, చింతమల్ల రమేశ్, రత్నప్రసాద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు గురువారం నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం లక్ష్మాపురం గ్రామాలలో అభయహస్తం పేరిట ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు దరఖాస్తులను ప్రజలకు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ 6 గ్యారంటీలు పొందాలి అంటే అభయహస్తం ప్రజా పాలన దరఖాస్తులను నింపి అధికారులకు అందజేయాలని సూచించారు ఏమైనా ప్రజలకు సందేహం ఉంటే అధికారులను సమాచారం అడిగి తెలుసుకొని నివృతి చేసుకోవాలని పేర్కొన్నారు అధికారులు ప్రజలకు సహకరించాలని కోరారు లక్ష్మాపురం గ్రామానికి బీటీ ఫార్మేషన్ రోడ్డు మంచినీటి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో పిడి కిరణ్ కుమార్ ఎంపీపీ కూరము మనీ వెంకన్న పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు డి ఈ కొండయ్య తాసిల్దార్ బ్రహ్మయ్య ఎంపీడీవో జి శోభారాణి డిటి షాహిని బేగం సర్పంచ్లు కుంటపల్లి సుధాకర్ తీగుళ్ల స్వరూప ప్రశాంత్ ఎంపీటీసీ ఏగురి మంజుల ఎలమ కంటి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : మండల పరిధిలోని రామలక్ష్మీపురం, అడ్లూరు, మంగల్ తండా, అల్వాలపురం గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామలక్ష్మీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని జడ్పిటిసి కృష్ణకుమారి శేషు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం మాట ఇచ్చినట్టుగానే 20 రోజుల్లోనే లబ్ధిదారులందరికీ లబ్ధి చేకూరుస్తుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. గ్రామలలో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజా పాలన ప్రజలకు చేరువుగా అందించడానికి ప్రజా పాలన కార్యక్రమం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. దీనిలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా నిర్ణీత కాలంలో సామాజిక భద్రతా



సూర్యాపేట....

కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ముఖ్యంగా ఆరు గ్యారెంటీ పథకాలు నెరవేర్చడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యంగా పనిచేస్తుంది. గురువారం నుండి జనవరి 6 వరకు 8 రోజులు దరఖాస్తులను మన గ్రామల లోనే తీసుకోవడం జరుగుతుంది అన్నారు. లబ్ధిదారులందరికీ కూడా దరఖాస్తు ఫారం లోను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది.దరఖాస్తు ఫారం లో లబ్ధిదారులు మీకు కావాల్సిన పథకంలో వివరాలను నింపి దాంతోపాటుగా రేషన్ కార్డు ఆధార్ కార్డు ప్రతులను గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయబడిన కౌంటర్లలో అందజేసి రసీదు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా పాలన స్పెషల్ ఆఫీసర్ తంగెళ్ల వాసు గారు ఎంపీడీవో విజయశ్రీ గారు మరియు టీం మెంబెర్స్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాలకీడు : తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అర్హులందరికీ సంక్షేమ ఫలాలను చేరవేస్తుందని, మండల ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, జడ్పిటిసి బుజ్జి మోతిలాల్ లు స్పష్టం చేశారు. గురువారం మండలంలోని దేవుల తండా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను అర్హులకు చేరవేటంలో భాగంగా ఈరోజు నుండి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు ప్రభుత్వం స్వీకరిస్తుందన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రజలు ఏ సమస్యలున్న నిర్భయంగా మండల కార్యాలయాలకు రావచ్చని తెలిపారు. రాజకీయాలు, కుల, మత వర్గ విభేదాలు లేకుండా తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుమన్ నాయక్, మండల కాంగ్రెస్ సీనియర్ లీడర్, సజ్జాపురం తండా సర్పంచ్ మోతిలాల్ నాయక్, హనుమంతు, ఉప సర్పంచ్ సైదా, కోటియా తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని స్థానిక 19వ వార్డు కౌన్సిలర్ కోళ్ల ప్రసన్న లక్ష్మీ కోటిరెడ్డి తెలిపారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల అమలకు చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాల అమలకు శ్రీకరం చుట్టడం అభినందనీయం అన్నారు. వార్డులో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు చేరేలా అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీసీ వెంకటేశ్వర్ రెడ్డి, ముంద్రా రామారావు, డేగ శ్రీధర్, అశోక్, ఖాదర్, క్షత్రియ్యగుండపనేని వేణు, లంకల కుటుంబ రెడ్డి, దాచేపల్లి స్వామి,చిన్నమ్మ రెడ్డి, చింతా నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: తెలంగాణలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరువయ్యేలా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోంది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి ప్రజాపాలన



కోదాడరూరల్...

కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో ప్రకటించిన పథకాలకు ఒకే దరఖాస్తుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రైతుభరోసా, మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డుల సమస్యలకు సంబంధించి ఒకే దరఖాస్తు ఫారాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామాన్ని మొదటి గ్రామ సభ లో 6 గ్యారంటీలో స్కీముల దరఖాస్తును స్వీకరించామని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామెల్, జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. గ్రామ సభలో గ్రామ ప్రజలతో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మాట్లాడుతూ ఈ నెల 28 నుండి జనవరి 6వ తేది వరకు నిర్వహించబోయే ప్రజాపాలన కార్యక్రమంలో మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి, జీవిత పథకాల లబ్ధి కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి కిరణ్ కుమార్ , మండల తాసిల్దారు రమణారెడ్డి, మండల పరిషత్ కార్యాలయం ఎంపీ ఓ మారయ్య, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు,వివిధ శాఖ అధికారులు, సిబ్బందులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ స్నేహలత, గ్రామ సర్పంచ్ సోమలక్ష్మి అంజయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపీటీసీ ధరావత్ జుమిలాల్ నాయక్, మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, కౌన్సిలర్ భాస్కర్ నాయక్, సుంకరి జనార్దన్, గ్రామ పార్టీ అధ్యక్షులు, గూడ నాగరాజు, రాకేష్ సోమనర్సయ్యకందుకూరి లక్ష్మయ్య, ఆఫీజ్, తిరుమని యాదగిరి, బత్తుల శ్రీనివాస్, కిష్టు నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వేంల : ప్రజాపాలన గ్రామసభలలో దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూసుకోవాలని జెడ్పీసీఈఓ సురేష్ అన్నారు. మండలంలోని గుంపుల, తుల్జరావు పేట, బీష్మ తండ, మొగ్గయ్య గూడెం, గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో గురువారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు.



నాగారం...

గుంపుల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంను జడ్పీ సి ఈ సురేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చినమాట ప్రకారం హామీల అమలుకు అభయహస్తం 6 గ్యారంటీల ఫైలుపై తొలిసంతకం చేశారని వాటిని అమలు లోకి తీసుకురావడానికి ప్రజా పాలన గ్రామసభలు ఏర్పాటు చేశారని తెలిపారు. అనంతరం మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి గుంపుల గ్రామపంచాయతీ కార్యాలయం లో ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి దరఖాస్తుదారులతో మాట్లాడారు..పలు కార్యక్రమాలలో డిఎండబ్ల్యూఓ జగదీశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, తహశీల్దార్ రంగారావు, ఎంపీడీవో లక్ష్మి సర్పంచులు హముదా,భూక్య రాజ్యాలక్ష్మి నాగునాయక్, దొంగరి కోటేశ్వరరావు, నాతాల రాంరెడ్డి, ఎంపీఓ గోపి, ఏపీఓ ఇరుగు నాగయ్య, మండల వ్యవసాయ అధికారి ఆశకుమారి, డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీ, ఆర్ఐ రామారావు, మౌనిక, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్, కాసం లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, వేణుధర్, ఉపసర్పంచ్ కృష్ణ, మోహన్, పంచాయతీ కార్యదర్శులు అశోక్ కుమార్,శ్రీకాంత్, జోత్స్న, వైద్య అధికారులు, ఆశవర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం : ప్రజాపాలన కార్యక్రమంలో గురువారం మండల పరిధిలోని 4 గ్రామపంచాయతీ లలో మొత్తం 438 దరఖాస్తులు వచ్చాయని తాసీల్దార్ సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగదీస్వర రెడ్డి, ఏడి నాగేందర్, స్పెషల్, ఎంపిఓ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

తొలి రోజు 8809దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలోని ప్రజా పాలన కార్యక్రమంలో మొదటి రోజు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. గురువారం మొదటి రోజు జిల్లాలోని 89 గ్రామ పంచాయతీలలో 6134 అలాగే 21మున్సిపాలిటీ వార్డులలో 2675 ప్రజల నుండి మొత్తం 8809 దరఖాస్తులు స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమంలో ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది కలిగే విదంగా ఉండొద్దని , ప్రతి చోట వచ్చే ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని అలాగే కౌంటర్ల వద్ద పారదర్శకతతో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి రసీదులు తప్పక అందించాలని సూచించారు. ప్రజలకు అభయ హస్తం దరఖాస్తు పూరింపులో హెల్ప్ డెస్క్ సిబ్బంది సహకారం అందించాలని సూచించారు. ప్రతి నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని నిర్దేశించిన విదంగా జనవరి 6 వరకు సిబ్బంది విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు.

ప్రజా పాలనలో అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ప్రియాంక



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

ప్రజా పాలన గ్రామసభల్లో అర్హులందరూ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ప్రియాంక తెలిపారు. గురువారం మండల పరిధిలోని బోరింగ్ తండా దుబ్బ తండాలలో జరిగే ప్రజా పాలన గ్రామ సభల కార్యక్రమాలు పరిశీలించి వారు మాట్లాడారు. దరఖాస్తు ఫారం లో ఉన్న ఐదు పథకాలకు కావాల్సిన అందజేయాలని వారు కోరారు. గ్రామంలో ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరు దరఖాస్తు ఫారాన్ని రాసుకొచ్చి కౌంటర్లు అందజేయాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు రసీదును పొందాలని తెలిపారు.

ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలను సద్విని చేసుకోవాలి ఆర్డిఆర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీపథకాల అమలు లో భాగంగా ప్రజా పాలన గ్రామసభల్లో అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కోరారు. ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమాల సందర్శన లో భాగంగా గురువారం మండల పరిధిలోని బోరింగ్ తండాలో జరిగే గ్రామసభలు సందర్శించి అధికారులతో లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వేనా రెడ్డి,చింతపల్లి రమేష్ కౌన్సిలర్ శ్రీనివాస్, రవీందర్, జాటోతు పెద్ద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ప్రజాపాలన గ్రామసభలుప్రారంభం

ప్రజా పాలన గ్రామసభల్లో భాగంగా మండల పరిధిలోని గురువారం మొదటి రోజు దుబ్బ తండా, ఖాసీగూడెం తండా, బోరింగ్ తండా, కొత్త తండాల లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామసభ లో పాల్గొన్న వారికి అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం దరకాస్తు పత్రాల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల లో ప్రత్యేక అధికారులు వెంకట్ రెడ్డి ,నాగేంద్ర శర్మ,ఎంపిడిఓ మల్సూర్ నాయక్, తహసిల్దార్ కృష్ణయ్య, డిప్యూటీ తాసిల్దార్ పుష్ప, ఎంపీ ఓ సంజీవ, ఏవో దివ్య, సర్పంచులు రవీందర్ రమేష్ మంగమ్మ సుశీల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దండు మైసమ్మ హుండీ ఆదాయం 5.65లక్షలు



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

మండల పరిధిలోని నెమ్మికల్ శ్రీ దండు మైసమ్మ ఆలయంలో హుండీ ఆదాయాన్ని గురువారం ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల సమక్షంలో లెక్కించారు.107 రోజులకు గాను 5 లక్షల 65 వేల 437 రూపాయలు సమకూరినట్లు ఆలయ అధికారి కుశలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం వెంకటలక్ష్మి, ఎంపీటీసీ ఎడవల్లి ముత్తయ్య, వార్డు సభ్యులు మధు, ఎల్లయ్య, గోపగాని సత్యం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.లెక్కింపులో కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు దండు మైసమ్మ ఆలయం లో గురువారం హుండీ లెక్కింపు లో అధికార కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారంటూ స్థానికులు ఆరోపించగా హుండీ లెక్కింపు లో గ్రామస్తుల సహకారం తీసుకోవచ్చని ఈఓ కుషలయ్య వివరణ ఇచ్చారు.

దరఖాస్తులు పంపిణీ

నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. గ్రామ కార్యదర్శి బాబు తో పాటు, మండల వైస్ ఎంపీపీ పిస్సెల్లి ఉపేందర్ రావు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈనెల 30న గ్రామంలో నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తు ఫారాలను, ముందుగానే ప్రజలకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. దరఖాస్తు ఫారాలను నింపడంలో లబ్ధిదారులకు సహకారం అందించాలని అధికారులను కోరారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. అందులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో స్త్రీ పురుషులకు విడివిడిగా ఆరు కౌంటర్లు ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కార్యదర్శి తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, లబ్ధిదారులు, గ్రామస్తులు అత్తి రాంబాబు, ఎస్ కె ఉస్మార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ ఇరుముడి పూజ

నవతెలంగాణ-చివ్వెంల

భక్తిశ్రద్ధలతోనలభై ఒక్క రోజుల నిర్వహించే ఇరుముడి మాలాధారణ పూజ ను ఘనంగా నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని జయరాం గుడి తండా ఆవాసం హలవత్ తండాలో కొలువై ఉన్న ఉదయ్ హనుమాన్ దేవాలయంలో ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హనుమాన్ మాల ధారణ ఆలపించిన భక్తి గీతాలు కీర్తనలు భజనలు భక్తులను ఎంతోగాను ఆకర్షించాయి. దీంతో ఇరుముడి ప్రాంగణం శ్రీరామ గోషతో మారు మోగింది అనంతరం స్వాములకు భక్తులకు గ్రామ వాసి హలావత్ బాలు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్వాములు రమేష్, సంతోష్, వినోద్ మహేష్, నాయకులు వెంకన్న ,దేవుల, శంకర్ భక్తులు పాల్గొన్నారు.



పెన్షనర్లకు నకారా చేసిన సేవలు చిరస్మరణీయం

- పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య

నవతెలంగాణ-కోదాడరూరల్

పెన్షనర్లకు నకారా చేసిన సేవలు చిరస్మరణీయమని ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు.గురువారం పట్టణంలో ని పబ్లిక్ ఆడిటోరియంలో జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జాతీయ పెన్షనర్స్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా నాకరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ రానున్న 2024 సంవత్సరంలో పెన్షనర్ ల న్యాయమైన సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించేందుకు రాష్ట్ర నాయకత్వంతో కలిసి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం బకాయిలు ఉన్న మూడు డిఏ లతో పాటు పిఆర్సీ అమలు చేసి హెల్త్ కార్డులు ఉన్న పెన్షనర్లకు నగదు రహిత చికిత్సకు ఉన్న అడ్డంకులను ప్రభుత్వం తొలగించాలన్నారు. అనంతరం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు,కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి. శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, పూర్ణచంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత జాతికోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంస్కరణలు తెచ్చింది



తిరుమలగిరి....

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో ఎన్నో సంస్కరణలతో భారతజాతి అభివృద్ధి కోసం కృషి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ 139 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు యం.డి. అంజద్ అలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేకును ఆయన కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1885 డిసెంబర్ 28న భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భవించిందని తెలిపారు.స్వామ్యవాద, ప్రజాతంత్ర, జనాదరణ సిద్ధాంతం కలిగిన పార్టీ కాంగ్రెస్ అని ఆయన చెప్పారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు శ్రమించారని, వారిలో మహాత్మగాంధీ, బిఆర్ అంబెద్కర్ మొదలగు లాంటి వారు ఎందరో భారత జాతీయ కాంగ్రెస్ సభ్యులుగా ఉండి ఎంతో సేవ చేశారని కొనియాడారు.138 సంవత్సరాలు భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రలో దేశంలో 47 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ స్థాపనకంటే ముందు దేశంలో పేదరికంతో కొట్టుమిట్టాడుతుండే వారని అది భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భవించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలోనే భారతదేశంలో పెదరింకం తగ్గిందన్నారు..డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కొప్పుల వేణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ల రమేష్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,చివ్వేంల మండల పార్టీ అధ్యక్షులు దారావత్ వీరన్న నాయక్, కౌన్సిలర్లు బాలుగౌడ్, శైలేందర్, పద్మ శనగాని రాంబాబుగౌడ్, నరేందర్ నాయుడు, సాయి నేత తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల కేంద్రంలో లికాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈడీసీసీ ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు ,మండల అధ్యక్షులు మోరపాక సత్యం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివా, తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేల్పుల రమేష్, మండల అధ్యక్షులు మోరపాక సత్యం, టౌన్ అధ్యక్షులు మేకల రాంబాబు జాజిరెడ్డి , గూడెం లో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బింగి శ్రీకాంత్‌లిఅర్వపల్లి టౌన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోమారి మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం : మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి గార్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడి కేక్ కట్ చేసి, అందరికీ స్వీట్లు పంచి పెట్టడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామెల్ తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ లు హాజరై జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. భారతీయుల్లో రాజకీయ చైతన్యం కలిగించడానికి 19వ శతాబ్దంలో భారతదేశంలోని రాజకీయ సంస్థలను స్థాపించి దేశస్థాయిలో రాజకీయ సభ ఏర్పాటు కోసం 1885 డిసెంబర్ 28న ఎఓ హ్యూమ్ అనే ఆంగ్లేయ అధికారి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీని స్థాపించారన్నారు. శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం తెచ్చిన గొప్ప చరిత్ర గల పార్టీ, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలకోసం ఎప్పుడు పాటుపడేది ఒక



చిలుకూరు...

కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థాపించి 137 సంవత్సరాలు పూర్తయి 138వ సంవత్సరంలోకి అడుగుడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ గ్రామ శాఖ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎస్సీ, బీసీ, ఎస్టీ,ఎస్సీ సెల్ చైర్మన్లు, మున్సిపల్ వార్డు ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు :ాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవటం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని గ్రామ సర్పంచ్ కొడారు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ సెంటర్లో కాంగ్రీస్ పార్టీ జెండా ఎగరవేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు మార్పు కోరుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె సొందుమియా, జిల్లా నాయకులు యడవెల్లి పుల్లారావు, అలసకాని వెంకటయ్య, గరిణే శేషగిరి, ,కొల్లు నాగయ్య, జి.సైదిరెడ్డి, పొందూరి రమేష్, నెల్లూరి నాగేశ్వరరావు, దొంతగాని నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం గురువారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు జెండా ను ఎగరవేశారు అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు వెలగట్టలేని అన్నారు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధ కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని పలువురు నాయకులు ఈ సందర్భంగా వివరించారు ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న అరుణ్ కుమార్ దేశ్ముఖ మాజీ సర్పంచ్ గొట్టే వెంకటరామయ్య పోతుల జ్ఞానయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
3
శుక్రవారం | డిసెంబర్ 29, 2023 | www.navatelangana.com

కల్లుగీత కార్మికుల పాలకవర్గ ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధి లోని టేకులసోమారం గ్రామంలో గురువారం నిర్వహించిన కల్లుగీత కార్మికుల పాలకవర్గ ఎన్నికలలో అధ్యక్షులుగా నరగోని అశోక్ ఏకగ్రవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గోద లక్మయ్య, కార్యదర్శి కాసుల పరమేష్, డైరెక్టర్లు గా నరగోని పాండు,నరగోని వెంకటేశం, మల్లయ్య, నోముల శంకరయ్య, బుర్రకమ్మ , దంతూరి జయమ్మ ఎన్నికయ్యారు. గ్రామ సర్పంచ్ చేగూరి బిక్షపతి, ఎన్నికల అధికారి సీనియర్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాస్ సమక్షంలో పాలకవర్గం ఎన్నుకున్నారు.అనంతరం గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గీత కార్మికుల మాజీ అధ్యక్షులు నారగోని రమేష్, గ్రామ ప్రజలు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ- భువనగిరి రూరల్



భువనగిరి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘం తరఫున భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కట్టించాలని, విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ పై అసెంబ్లీలో ప్రస్తావించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మేటి మహేష్, బాలాజీ నాయక్, వీరయ్య పాల్గొన్నారు.

ప్రజా పాలనలో ప్రతి కుటుంబానికీ ఆరుగ్యారెంటీలు



వలిగొండరూరల్



ఆలేరుటౌన్



రామన్నపేట

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-వలిగొండరూరల్

ప్రజాపాలన ద్వారా ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి కుటుంబానికి అందాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషంగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని మండలంలోని నాతాళ్లగూడెంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాతాళ్లగూడెంలో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటించడం ఎవరూ అనుకోలేదన్నారు. ఇది ధైర్యం కలిగిన ప్రభుత్వమని, కొత్త ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీలపైనే మొదటి సంతకం చేశారన్నారు. తెలంగాణ వాసులకు మంచి రోజులు వచ్చాయని, ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని, గతంలో ఆరోగ్యశ్రీ వైద్య సహాయం కింద ఉన్న 5 లక్షలను పది లక్షలకు పెంచారని, రెండు గ్యారెంటీలు మొదలయ్యాయని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులో కోరిన విధంగా రైతుభరోసా, గృహజ్యోతి, మహాలక్ష్మి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు అమలుచేయడం జరుగుతుందని, విద్యాసంస్థలు మొదలైనప్పుడు విద్యావికాసం



తుర్కపల్లి

పథకం అమలు జరుగుతుందని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు మాట్లాడుతూ. ప్రభుత్వమే మీవద్దకు వచ్చి ఏఏ పథకాలు కావాలని ప్రజలను అడుగుతున్నదని, గురువారం నుండి వచ్చే నెల 6 వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా 5 గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులు తీసుకోనున్నట్టు తెలిపారు. ఎవరైనా దరఖాస్తులు అందించేందుకు రాలేకపోతే ఆందోళన చెందనవసరం లేదన్నారు. గ్రామ సభలో మొదటగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి, ఎంపిపి రమేశ్ రాజు, జడ్పిటిసి పద్మా అనంతరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి, మండల అభివృద్ధి అధికారి గీతా రెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లేశం, ఎంపిటిసి నర్సింహ్మా ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం అప్పులు చేసి దుబారా చేసింది
ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి, ప్రజా ధనాన్ని దుబారా చేసిందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం మండలంలోని నిదాన్ పల్లి గ్రామంలో ప్రారంభించారు. ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అంతకుముందు గ్రామంలోని మల్లన్న గుట్టపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి అధ్యక్షత నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలు కోరుకున్న ప్రభుత్వమే రాష్ట్రంలో వచ్చిందని ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను 48 గంటల్లోనే అమలు చేశామని ఆయన తెలిపారు. ఇంకా నాలుగు గ్యారెంటీలకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రజలందరూ పాల్గొని తమ సమస్యలను విన్నవించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వడానికి ప్రత్యేక సన్నాహాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గాలయ్య, ట్రాన్స్కో ఏ ఈ నరసింహ, జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య, మదర్ డైరీ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజా రెడ్డి, ఎంపీటీసీ మాదూరి జ్యోతి రామచంద్రరావు, జింకల ప్రభాకర్, పూస బాలకిషన్, మందడి రవీందర్ రెడ్డి, మందడి ఉదయ్ రెడ్డి, పున్న రమేష్, కొండ బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనతో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి వేగవంతం
ప్రజా పాలన లో భాగంగా దరఖాస్తుల స్వీకరణ

ఆలేరుటౌన్ : ప్రజా పాలనతో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి వేగవంతం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి పలు కేంద్రాలను ఆయన సందర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీలను అమలు చేయుటలో భాగంగా ఆలేరు పట్టణంలోని పలు వార్డులలో , మండలంలోని మాంతపురి సాయి గూడెం బహదూర్పేట కొలను పాక గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి వార్డు యందు దరఖాస్తుల స్వీకరణ నిమిత్తం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.ప్రజా పాలన కౌంటర్లను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సందర్శించారు.ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, కమిషనర్ చక్రపాణి, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు ఎంపీ ఓ సలీం, ప్రజా పాలన సమీక్షించారు ఈ కార్యక్రమంలో కమిషనర్ పి.చక్రపాణి, మండల స్పెషల్ ఆఫీసర్ జే.మధుసూదన్ , వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచ్లు ,వార్డు సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తు స్వీకరణతో ప్రభుత్వ బాధ్యత పెరిగిందని, ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య అన్నారు.

ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ఆలేరు మున్సిపాలిటీ లోని సాయిగూడెం లో ప్రజాపాలన గ్రామ సభలో అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల సేకరణ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దరఖాస్తు సేకరణ కౌంటింగ్ ప్రారంభించి ప్రజల వద్ద నుండి ఆరు



యాదగిరిగుట్ట

గ్యారెంటీ ల పథకాల అర్జీలను స్వీకరించడం ద్వారా సంక్షేమ పథకాల అమలుకు మార్గం సుగమమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిరూరల్

తుర్కపల్లి : తుర్కపల్లి మండలం బాబుల నాయక్ తాండ ప్రజాపాలన గ్రామ సభలో అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల సేకరణ కార్యక్రమాన్ని సందర్శించిన లిప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.దరఖాస్తు సేకరణ కౌంటర్ పరిశీలించారు. ప్రజల వద్ద నుండి ఆరు గ్యారెంటీ లకు సంబంధించిన పథకాలకోసం ఎంత మంది ప్రజలు అర్జీలు పెట్టుకున్నారో అధికారులను ఆడిగితెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు స్పెషల్ ఆఫీసర్ శ్యామ్ సుందర్ ఎంపీడీవ్ ఉమాదేవి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : ప్రజల వద్దకే ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించినట్లు భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ తెలిపారు. గురువారం మండలంలోని కేసారం, రామచంద్రాపురం, పెంచికల పహాడ్, బాలంపల్లి గ్రామాలలో ఆరు గ్యారెంటీల పథకాల అమలు కోసం గ్రామ సభలు నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఆరు గ్యారెంటీ పథకాలను అందజేసేందుకు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ప్రజల సమక్షంలో గ్రామసభలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, జడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీ ఓ అనురాధ దేవి, ఎంపిటిసి పాశం శివానంద్, ఆయా గ్రామాల సర్పంచులు భువనగిరి శ్రీనివాస్ గౌడ్, పోతుల కృష్ణ యాదవ్, సిల్వర్ పుష్ప ఎల్లయ్య,కశపాక అరుణ నరేష్, ఆ యా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పట్టణకేంద్రంలో స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్డీవో అమరేందర్, డీసీపీ రాజేష్ చంద్ర , మున్సిపల్ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ప్రారంభించారు. వార్డు సభలో ఐదు గ్యారెంటీ పథకాల దరఖాస్తుల ఫామ్ లను ప్రజలకు అందజేశారు. ఈకార్యక్రమంలో భువనగిరి పట్టణ ఏసిపి సైయిరెడ్డి రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణ , మహిళ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అర్జునయ్య , పట్టణ ఎస్సై అరుణ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్: చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగారెడ్డిగూడెంలో అభయాసం దరఖాస్తులను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గురువారం స్వీకరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ప్రజా పాలన రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ కేఎంటి జగన్నాథ రావు చౌటుప్పల్ ఏసిపి మొగలయ్య,మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి వార్డు కౌన్సిలర్లు లింగస్వామి,సుల్తాన్ రాజు, కొయ్యడ సైదులు గౌడ్,ఉబ్బు వరమ్మవెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మండలం దామెర గ్రామపంచాయతీ కార్యాలయం లో ఆరు గ్యారెంటీ పథకాల దరఖాస్తులను చౌటుప్ప ల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో స్వీకరించి ప్రజలను గురువారం ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సందీప్ కుమార్,సర్పంచ్ నారెడ్డి అండాలు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా ప్రవేశపెట్టి ప్రజా పాలన ప్రజలు సజ్జినం చేసుకోవాలని ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి



భువనగిరి

అన్నారు మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలో ఎంపీడీవో బాల శంకర్ ప్రజాపాలనను ప్రారంభించగా ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ప్రభుత్వ గ్యారంటీలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు ఫారాలను నేటి నుండి జనవరి 6లోగా గ్రామాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశం , మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీనివాస్ , వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పిఎసిఎస్ చైర్మన్ కందడిభూపాల్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశం , పట్టణ కార్యదర్శి భారత లవ కుమార్, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి , గ్రామ సర్పంచులు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుదాహేమెందర్ గౌడ్ కోరారు.గురువారం పట్టణంలోని ఏడు ఎనిమిది వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆమే ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి ఏఈ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముల్లగూడెం లక్ష్మక్క పల్లిలో, ప్రారంభమైన ప్రజా పాలన: ప్రజల నుండి అపూర్వ స్పందన నవతెలంగాణ రాజాపేట: రాజాపేట మండలంలోని ముల్లగూడెం,లక్ష్మక్కపల్లి గ్రామాలలో గురువారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం గ్యారంటీ దరకస్తులను స్వీకరించడం జరిగినది. లక్ష్మక్క పల్లి లో 93, ముళ్ళ గూడెంలో 99 దరఖాస్తులను స్వీకరించడం జరిగింది అని మండల ప్రత్యేక అధికారి %ు%. పద్మావతి తెలిపారు. మహిళలకు పురుషులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని మధ్యవర్తులను ఎవర్ని సంప్రదించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఎంపీపీ గోపగాని బాలమని,మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ , సర్పంచి గొడుగు రాజు, ,ఇంజ లక్ష్మి, ఎంపీటీసీ స్వరూప , తహశీల్దార్ దామోదర్ , %ఎజూశీ% దినకర్ , మండల వ్యవసాయ అధికారిమాధవి, పూర్ణ చందర్ నర్సింహ , పంచాయతి కార్యదర్శులు మౌనిక ,స్వర్ణ , అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: ప్రజా పాలన అభయ హస్తం కార్యక్రమాన్ని లోని ఐదు గ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీసీపీ రాజేష్ చంద్ర ఆర్డిఓ అమర్ టార్గలు విజ్ఞప్తి చేశారు గురువారం భువనగిరి పట్టణంలోని 23 వ వార్డులో ప్రజా పాలన అభయహస్తం కార్యక్రమాన్ని

డీసీపీ రాజేష్ చంద్ర , ఆర్డీఓ అమర్ నాథ్ ప్రారంభించి మాట్లాడారు. గ్యారెంటీ పథకాల దరఖాస్తు ఫారంలను ప్రజలు తీసుకొని వాటిని భర్తీ చేసి జనవరి 6 లోపల అందించాలని కోరారు. ఒక కుటుంబం మొత్తం దరఖాస్తు ఫారం ని వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన బోయిన ఆంజనేయులు వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య కమిషనర్ నాగిరెడ్డి ,భువనగిరి పట్టణ ఏసిపి వెంకట్ రెడ్డి ,మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ, పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కృష్ణ, మహిళ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అర్జునయ్య, పట్టణ ఎస్సై అరుణ్ పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు విడుదల చేయాలి

నవతెలంగాణ-భువనగిరి





విద్యార్థులకు ఉపకార వేతనాలను విడుదల చేయాలని , సంక్షేమ హాస్టల్లో పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు కోరారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ,జిల్లా కలెక్టరేట్లో ఎస్ఎఫ్ఐ ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకుల, కేజీబివి, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ కేవలం ఆర్భాటం చేస్తూ సంక్షేమ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతున్నామని ప్రచారం నిర్వహించారు తప్ప పెంచిన మెస్ చార్జీలు అమలు చేయలేకపోయారని వారన్నారు. ఈ కార్యక్రమంలోఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల శివ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వేముల జ్యోతి వాసు, బుగ్గ ఉదయ్, పుట్టల ఉదయ్, ఎండి నేహాల్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆలేర్ పట్టణంలో గురువారం ఎమ్మెల్యే బీర్లయకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో సతమతమవుతుందని, ప్రధానంగా సంక్షేమ వసతి గృహాలు గురుకుల కేజీబీవీ విద్యార్థులు తీవ ఇబ్బందులు గురవుతున్నారన్నారు. గత ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచినట్లు ప్రకటించినప్పటికీ అవి అమలు కావడం లేదని, గత సంవత్సర కాలం నుంచి హాస్టల్ మెస్ చార్జీలు కూడా పెండింగ్ లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కందుల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కంతి విక్రం ,పుట్టల ఉదయ్, కంతి రాజకుమార్, కాముని ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

తొలిమెట్టు,ఉన్నతి కార్యక్రమాలను అమలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, యాదాద్రి జిల్లా సీఎంఓ పెసరు లింగారెడ్డి ఉధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా బుధవారం ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్ ,ఆలేర్ మండలంలోని వివిధ పాఠశాలలను పరిశీలించారు. విద్యార్థుల హాజరును, ప్రగతిని క్రమం తప్పకుండా మదింపు చేసి,ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధను పెట్టి,లక్ష్య కార్యక్రమం ప్రకారం వంద శాతం ఫలితాల లక్ష్యంగా కృషి చేయాలని కోరారు.మండల కేంద్రములోని జి.ప.ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాలలను, మండల వనరుల కేంద్రాన్ని,ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవిత కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు శేఖర్, సీ.ఆర్పీ తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రినిటీ స్కూల్లో మాల్కంబ్ క్రీడా పోటీల ఎంపికలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ పట్టణంలో ట్రినిటీ హైస్కూల్ ప్రాంగణంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి మాల్కంబ్ క్రీడా జట్ల ఎంపిక పోటీలు 14 సం.ల నుండి 17 సంవత్సరాల వరకు బాల బాలికలకు గురువారం నిర్వహించారు. ఎంపికల పోటీల్లో యాదాద్రిభువనగిరి,నల్గొండ, సూర్యాపేట జిల్లా నుండి సుమారు 100 మంది పాల్గొన్నారు.ఉత్తమ నైపుణ్యాలు ప్రదర్శించిన వారిని రాష్ట్రస్థాయిలో పాల్గొనే జిల్లా జట్లను ఎంపిక చేశారు.ట్రినిటీ పాఠశాల యజమాన్యం సంవత్సరం క్రితం మల్కంబ్ క్రీడా పరికరాలు,సామాగ్రిని ఏర్పాటు చేసుకొని గోపాల్ కోచ్ ద్వారా సాధన చేసి నైపుణ్యా లు ప్రదర్శించినందుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదాద్రిభువనగిరి జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె.స్టాలిన్ బాబు,ఎస్ ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నల్గొండ జిల్లా నుండి వాసుదే వరావు, యానాల ప్రభాకర్ రెడ్డి ,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీస్ ట్రస్టు కార్యనిర్వక కార్యదర్శి,ప్రసాద్ రావు, మాజీ ఎస్జీఎఫ్ సెక్రటరీ ,మల్కంబ్, అసోసియేషన్ నల్గొండ జి.జ్యోతి రెడ్డి ,ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపల్ వి.మంజుల, కరస్పాండెంట్, కృష్ణారావు పీడీలు,పీఈటీలు ,తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన స్టేట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు

నవతెలంగాణ - భువనగిరి



జిల్లాకేంద్రంలో జరుగుతున్న స్టేట్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు గురువారం ముగిశాయి.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, పి ప్రవీణ్ కుమార్, బి. జహంగీర్, టి రవి వెంకటేష్, సిఐ సుదీర్ కృష్ణ, శ్రీనివాస్ సూర్యనారాయణ రెడ్డి, శ్రీధర్, నరసింహ, టీఎస్ టీఏ కార్యదర్శి కె. శ్రీహరి, ప్రెసెంట్ శ్రీనివాస్ హాజరయ్యారు. గెలుపొందిన వారికి ఎమ్మెల్యే బహుమతులను ప్రదాన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీరక ధృఢత్వంతో పాటు విద్యా ఉద్యోగాలలో ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి కే.శ్రీహరి మాట్లాడుతూ ఇక్కడ బంగారు పతకం సాధించిన వారు జనవరిలో రాజస్థాన్‌లో జరిగే నేషనల్ మీట్ నందు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా అవడానికి ముఖ్య కారకులైన ఆర్గనైజింగ్ సభ్యులైన కే.శ్రీకాంత్ కే.సైదులు, కే.రవికుమార్, ఆర్ వినోద్, పి. వెంకటేష్, కే కుమార్, బాలకృష్ణ, సవిత్ కుమార్, ప్రశాంత్, విశాల్, అనిల్, రమేష్, అంబేద్కర్లను అభినందించారు.

50వేల రూపాయల విరాళం అందజేత

నవ తెలంగాణ -రాజాపేట

అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం 22 తేదీన రోజున జరుగుతున్న సందర్భంగా రాజపేట మండలంలోనిపారుపల్లి గ్రామం లో అన్నప్రసాదం, తోరణాలంకారణ, సౌండ్స్ సిస్టమ్ నిర్వహణ కోసం కట్కూరి మల్లారెడ్డి కుమారుడుకట్కూరి విజయ్ కుమార్ రెడ్డి(శ్రీరామ్ బేకరీ) గురువారం 50వేల రూపాయల విరాళం అందజేశారు. వారినీ గ్రామ యువకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బర్మా శ్రీశైలం, బుడిగి కరుణాకర్ ,రాసమల్ల మహేందర్ , వాల్పదాసు శ్రీకాంత్, పుప్పాల శ్రీశైలం, రవికుమార్ పాల్గొన్నారు.

సజావుగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ -రాజపేట

రాజాపేట మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ ఆధ్వర్యంలో ఎంపీపీ గోపగాని బాలమణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.... గత సమావేశం నుండి నేటి వరకు మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కొక్కరుగా వచ్చి వివరించాలని మండల అధికారులను ఆదేశించారు. ఎంపీఓ దినాకర్ మాట్లాడుతూ... ప్రతి గ్రామానికి అధికారులు వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తారని, ఆరు గ్యారంటీలు ఒకటే దరఖాస్తులో నింపి ఇవ్వాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే అధికారులు వాటిని అప్పుడే పరిష్కరిస్తారు. సర్పంచ్లకు ఇది చివరి సర్వసభ్య సమావేశం కావడంతో సర్పంచులందరూ వారికి సహకరించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి-ప్రవీణ్, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీపీ గోపగాని బాలమణి-యాదగిరి గౌడ్, ఎంపీఓ దినకర్, మండల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బిల్లులు విడుదల చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉపాధి హామీ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్ అన్నారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకుల సమావేశం చౌడబోయిన పరశు రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో జాతీయ గ్రామీణ ఉపాధి పనిని పనులు ప్రారంభించాలని, పెండింగ్లో ఉంటున్న బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య ,గొట్టిపాముల శ్రీనివాసరావు ,కిష్టయ్య, సామి ,ప్రవీణ్ ,రవి, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల పంపిణీ

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మండలంలోని గుడిమల్కాపురం, కోతులపురం, మహ్మదాబాద్, అల్లందేవిచేర్వు గ్రామాల్లో గురువారం తొలి రోజు ప్రజాపాలన లో దరకాస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ గుత్తా ఉమా దేవి, జడ్పిటిసి వీరమల్ల భానుమతి,తహశీల్దార్ ఎం కృష్ణ, ఎంపిడిఓ ఏ రాములు,మండల స్పెషల్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి,మండల అధికారులు,అంగన్వాడీ టీచర్స్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆందోళనకు గురి కావద్దు

- తహసీల్దార్ కృష్ణ

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

ప్రజా పాలన దరఖాస్తుల కోసం కులం,ఆదాయం సర్టిఫికెట్ జత చేయనవసరం లేదని తహసీల్దార్ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు దారులు ఆధార్ కార్డ్, రేషన్ కార్డు మాత్రమే జత చేయాల్సి ఉందని, కులం,ఆదాయం సర్టిఫికెట్ లు అవసరం ఉంటుందనే అపోహలకు గురి కావద్దని పేర్కొన్నారు. కులం ఆదాయం సర్టిఫికెట్ల కొరకు జిరాక్స్ సెంటర్లు, మీ సేవ ల చుట్టూ తిరగవద్దని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం డిసెంబర్ 29, 2023 www.navatelangana.com

కేజీబీవీ పాఠశాలకు పుస్తకాల అందజేత



నవతెలంగాణ-చండూరు

రచయిత, ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి తాను రాసిన బంతిపూలు బాలల కథల పుస్తకాలతో పాటు బాలల కోసం తెలంగాణ సరస్వత పరిషత్ ఆధ్వర్యంలో వెలువడిన పుస్తకాలను, పిల్లల కోసం పిల్లలు రాసినవి, పిల్లల కోసం పెద్దలు రాసిన బాల చెలిమి కథల పుస్తకాలను గురువారం స్థానిక కస్తూరిబా పాఠశాలకు పుస్తకాలను పాఠశాల ప్రత్యేక అధికారి సిహెచ్ మంజులకు వితరణ చేశారు. ఈ పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ప్రతిరోజు గ్రంథాలయం పీరియడ్లో వీటిని వినియోగించనున్నట్లు మంజుల తెలిపారు . బుచ్చిరెడ్డి పాఠశాలకు పుస్తకాలను అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ ఫ్యాకల్టీ టీచర్ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

బర్పటి జంగయ్య మృతి బాధాకరం: మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-డిండి

డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బర్పటి జంగయ్య మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం కందుకూరు గ్రామంలో జంగయ్య మృతదేహానికి రవీంద్ర కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట దేవరకొండ జడ్పిటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, ఎర్ర కృష్ణ, బొడ్డుపల్లి సంజీవ, సూరి, జాన్ రెడ్డి, సైదులు, అబ్దుల్ల, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన ఉమ్మడి నల్గొండ జిల్లా నోడల్ అధికారి, ఆరోగ్య శాఖ డైరెక్టర్ అర్వి.కర్ణన్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ప్రజా సంక్షేమం, అభివృద్ధి, మెరుగైన పాలనా కోసం ప్రభుత్వం



నల్లగొండ కలెక్టరేట్..

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా నోడల్ ఆఫీసర్, ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఆర్వి. కర్ణన్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం, ఐదు గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను గురువారం నల్గొండ పట్టణం డైట్ కళాశాల 5వ వార్డు, 21 వార్డులకు సంబంధించిన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో మాట్లాడి ఏ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్నారు. దరఖాస్తు ఏ విధంగా పూరించాలని వారికీ ఆయన వివరించారు. స్త్రీలు, పురుషులు, వృద్ధులు, వికలాంగులు, ఇతర విభాగాల వారీగా వచ్చిన దరఖాస్తుదారులతో కౌంటర్ల వారిగా పరిశీలించారు. దరఖాస్తు పూరించేటప్పుడు అధికారులు దరఖాస్తుదారుల వివరాలు సరిగ్గా నమోదు చేయాలని, తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. అదేవిధంగా విధిగా దరఖాస్తుదారులకు రసీదును అందించాలని ఆయన ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణం లో 48 వార్డ్ లలో 48 టీమ్ లు మున్సిపల్,అంగన్ వాడి, మెప్మా, ఆశాల తో టీమ్ లు ఏర్పాటు చేసినట్లు,ఈ నెల 28 నుండి 6 వరకు పని దినాల్లో ఆయా వార్డ్‌ల్లో దరఖాస్తులు స్వీకరణ చేస్తారని అన్నారు. పది టీమ్ లు ప్రత్యేకంగా అన్ని వార్డ్ లలో పర్యటిస్తారని అన్నారు.మున్సిపల్ కార్యాలయం లో దరఖాస్తుల స్వీకరణ కు కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, ఎస్పిడిసిఎల్ ఎస్ఈ చంద్ర మోహన్, 5వ వార్డ్ కౌన్సిలర్ పున్న గణేష్, 12వ వార్డు కౌన్సిలర్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులతో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ: అదనపు కలెక్టర్ శ్రీనివాస్

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో అభయహస్తం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ)



మిర్యాలగూడలో..

జే. శ్రీనివాస్ తెలిపారు. గురువారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని డైట్ కళాశాలలో 5వ వార్డ్, 21వ వార్డు, తిప్పర్తి మండలం రాయినిగూడెం గ్రామంలో అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి దరఖాస్తులను ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపాలిటీలలో వార్డుల వారీగా, గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయతీల వారిగా ఈ దరఖాస్తులను పంపిణీ చేసి, ఆయా పథకాలకు సంబంధించిన వివరాలు నమోదు చేసి అధికారులు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రవి, మున్సిపల్ కమిషనర్ కంధు కూరి వెంకటేశ్వర్లు, 5వ వార్డ్ కౌన్సిలర్ పున్న గణేష్, 12 వ వార్డు కౌన్సిలర్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని ఒకటి నుంచి 8 వార్డులలో దరఖాస్తుల స్వీకరణ వార్డు సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటో వార్డులో ఎస్పీ గార్డెన్‌లో జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హామీలు అమలు చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసే సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందేలా చూడాలన్నారు. పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అరుదైన ప్రతి ఒక్కరు పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వందరోజుల అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా పాలనను ప్రజలందరూ మద్దతు నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డిఓ చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ఎంఈఓ బాలాజీ నాయక్ వార్డు కౌన్సిలర్లు శాగం జయలక్ష్మి జలంధర్ రెడ్డి, బంటు లక్ష్మీనారాయణ, ముదిరెడ్డి నర్సిరెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు



పెద్దవూరలో..

నాగార్జునసాగర్: ప్రజాపాలన కార్యక్రమాన్ని నందికొండ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎస్ఐ సంపత్ మరియు 1వ వార్డు కౌన్సిలర్ మంగత నాయక్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం కమిషనర్ మాట్లాడారు. ప్రజలు దరఖాస్తుతో పాటు ఆధార్, తెల్లరేషన్ కార్డు జిరాక్స్ ప్రతిని జత పరిచి వివరాలన్నీ వాస్తవమేనని ధ్రువీకరిస్తూ సంతకం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉంగరాల శ్రీనివాస్, మోహన్ నాయక్, చంద్రయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

పెద్దవూర: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు చేపట్టనున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి ధరఖాస్తులు స్వీకరించాలని ఎంపిడిఓ కూన్ రెడ్డి విజయకుమారి అన్నారు. గురువారం మొదటి రోజు మండలంలో పినవూర, తుంగతుర్తి, నాయిన వాణికుంట గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన సభలను పర్యవేక్షించారు. 29న బట్టుగూడెం, పోతునూరు, పొట్టేవాని తండా, 30న చింతపల్లి, జయరాం తండా, పులిచర్ల, జనవరి 2న గేమ్యానాయక్ తండా, పాల్తీతండా, తెప్పలమడుగు, లింగంపల్లి, పర్వేదుల, ఉట్లపల్లి, 3న బసిరెడ్డి పల్లి, కోమటి కుంట తండా, శిరసనగండ్ల, 4న గర్నేకుంట, కొత్తలూరు, కుంకుడు చెట్టు తండా, 5న నీమానాయక్ తండా, పెద్దవూర, వెల్మగూడెం, 6న చలకుర్తి,పెద్దగూడెం గ్రామాల్లో ప్రజాపాలన సభలద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి,రాజశేఖర్, అంగన్వాడీ సూపర్ వైజర్ గౌసియా బేగం, ఏఓ సందీప్ కుమార్,అంగన్వాడీ టీచర్లు నారాయణమ్మ, అంజమ్మ, పద్మ,రమణ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మర్రిగూడ: రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని మర్రిగూడ, వట్టిపల్లి, దామెర భీమనపల్లి, కొట్టాల గ్రామాలలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.దామెర భీమనపల్లి, మర్రిగూడ గ్రామాలలో తాసిల్దార్ బక్క శ్రీనివాసులు ఆధ్వర్యంలో వట్టిపల్లి,కొట్టాల గ్రామాలలో ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ సభల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్, సూపరింటెండెంట్ సయ్యద్ యాకూబ్, ఆర్ ఐ బషీర్, ఎపియం సంకు హరి, ఏపీవో వెంకటేశం, ఎంపీఓ ఝాన్సీ, కరెంట్ ఎఈ రాజేష్, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, సర్పంచులు నల్ల యాదయ్య, కుంభం శ్రీనివాస్ రెడ్డి, స్వాతి పాల్గొన్నారు.

వట్టిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంను జెడ్పీ



మునుగోడులో..

సీఈవో ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన టీం లీడర్ ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావును కార్యక్రమం యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సయ్యద్ యాకూబ్, ఏపీయం సంకు హరి, ఏపిఓ వెంకటేశం, ఎంపీ ఓ జాన్సీ, ఏఈ లు రాజేష్, వెంకటేశ్వర్లు, సర్పంచ్ స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల్లో హామీ ఇచ్చిన అభయహస్తం పథకంలోని ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రజా పాలన కార్యక్రమం ద్వారా మండలంలో గురువారం దరఖాస్తుల స్వీకరణ మొదలయింది. ఈ కార్యక్రమం జనవరి 6 వరకు కొనసాగుతుంది. మొదటి రోజు మండల కేంద్రంతో పాటు బాలాజీ నగర్, చిలకమర్రి, అక్కంపల్లి గ్రామపంచాయతీలలో మండల స్థాయి అధికారులు ఎంపీడీవో అజ్మీరా దేవిక, ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఎంపీఓ వి.మోహన్ రెడ్డి, ఏపీవో శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. చిలుకమర్రిలో సర్పంచ్ కేతావత్ విజయలక్ష్మీ మున్నా నాయక్ ప్రజా పాలన కార్యక్ర మాన్ని ప్రారంభించి,అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకొవాలన్నారు. ప్రతి పథకానికి తెల్ల రేషన్ కార్డు తప్పని సరి చేయడంతో, కొత్త రేషన్ కార్డుల ధరఖాస్తుకు పారంలో నిబంధనలు పొందుపరచక పోవడంతో తెల్లకాగితంపై అర్హుల నుండి అధికారులు ధరఖాస్తులను స్వీకరించినప్పటికి లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎనిమిది పని దినాల్లో ప్రతిరోజు ఉదయము 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు. ఆరు గ్యారెంటీల కోసం ప్రత్యేకంగా ఒక ఉమ్మడి దరఖాస్తు పత్రాన్ని రూపొందించి, ధరఖాస్తుదారులకు ఉచితంగా అందించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండల ప్రత్యేక అధికారి జిల్లా పశు



దేవరకొండలో..

సంవర్ధక శాఖ ఎ డి .నాగమల్లేశ్వర్ రావు ప్రజా పాలన కార్యక్రమంలో ధరఖాస్తుల స్వీకరణ సరళిని పరిశీలించి, దరఖాస్తుదారులకు ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. అందుబాటులో లేని లబ్ధిదారులు తర్వాతి రోజుల్లో సమర్పించుకోవచ్చని అధికారులు తెలిపారు.

మునుగోడు: చివరి వరుసలో వున్నా ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ స్థాయి సంఘం చైర్మన్ , మునుగోడు జెడ్పీటీసీ నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్ అన్నారు గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీల ధరకాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మండలంలోని చల్మెడ గ్రామంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చలిమెడ సర్పంచ్ కర్నాటి మహేశ్వరి, తహసీల్దార్ నరేందర్, గ్రామ సెక్రటరీ సింధు, బండమిది యాదయ్య తదితరులు ఉన్నారు.

దేవరకొండ: దేవరకొండ పురపాలక సంఘము ఆధ్వర్యంలో గురువారం 20 వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి వార్డు నందు 5 కౌంటర్లు ఏర్పాట్లు చేసి, దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని కమిషనర్ వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో 5 టీంల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాంపల్లి: ప్రజా పాలన కార్యక్రమానికి మొదటి రోజు మండలంలో అపూర్వ స్పందన లభించింది. మండలంలో మొత్తం 32 గ్రామపంచాయతీలకు గాను మొదటి రోజు బండ తిమ్మాపురం, గట్ల మల్లేపల్లి, రాందాస్ తండా, నరసింహులగూడెం నాలుగు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ఐదు గ్యారంటీలకు గాను ప్రజల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఆయా గ్రామాలలోని కార్యక్రమాలలో సర్పంచులు రేవల్లి సుధాకర్, నాగులవంచ శ్రీలత, మెగావాత్ నీల రవి నాయక్, బల్గూరి విష్ణువర్ధన్ సాగర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ గుగులోతు దేవ సింగ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే శేషు కుమార్, డిప్యూటీ తహసిల్దార్ ఇస్సాక్, పంచాయతీ రాజ్ ఏ ఈ సతీష్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రయ్య, ఏపీవో ఇర్మియ, ఇంచార్జ్ ఏపీఎం సత్యనారాయణ, ఆర్ ఐ దయాకర్ రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

వేములపల్లి: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలో 199 దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని అన్నపరెడ్డిగూడెం, తిమ్మారెడ్డి గూడెం గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేసేందుకు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. తొలిరోజు మండలంలో 199 దరఖాస్తులు స్వీకరించారు. తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో 214



చిట్యాల టౌన్..

కుటుంబాలకు గాను 108 దరఖాస్తులు, అన్నపురెడ్డి గూడెం గ్రామంలో 241 కుటుంబాలకు గాను 91 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య పాల్గొని మాట్లాడారు. ఎండిఓ జానయ్య ఎమ్మార్వో శ్రీనివాస్ శర్మ మండల అధికారుల సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఎండిఓ జానయ్య ఎమ్మార్వో శ్రీనివాస శర్మ, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

కేతపల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజాపాలన టీంలీడర్లు తాసిల్దార్ ఎస్ మధుసూదన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి వై హరికృష్ణ అన్నారు. కేతపల్లి మండలంలోని కొత్తపేట, ఉప్పలపాడు గ్రామాలలో గురువారం ప్రజాపాలన గ్రామసభను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ప్రజలు 6 గ్యారంటీల కొరకు తమ వివరాలను దరఖాస్తుల పొందుపరిచి సంబంధిత అధికారులకు గ్రామ సభలలో అందించాలని కోరారు. ఈ దరఖాస్తుల స్వీకరణ వచ్చే నెల ఆరో తారీకు వరకు కొనసాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ప్రజా పాలన గ్రామసభల్లో భాగంగా మొదటి రోజు గురువారం మండల పరిధిలోని చెరువుగట్టు గ్రామంలో జరిగిన గ్రామసభకు ఆయన హాజరై మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు త్వరలోనే నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియను సైతం చేపట్టడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. గ్రామ సభలో లబ్దిదారులు ఇచ్చిన దరఖాస్తుకు రసీదు ను ఇచ్చి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండెగోని యాదగిరి గౌడ్, మండల విద్యాధికారి నరసింహ,



నార్కట్‌పల్లిలో..

ఎంపీ ఓ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీటీ మండల అధ్యక్షులు బత్తుల ఉష య్య, మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణ, గడుసు శశిధర్ రెడ్డి, తదితరుల్ను పాల్గొన్నారు.

ప్రజాపాలనకు అనూహ్య స్పందన: ప్రజాపాలన గ్రామ సభలకు మండలంలోని నాలుగు గ్రామపంచాయతీలు బాజాకుంట, చెరువుగట్టు కొండపాక గూడెం గోపాలయ పల్లిలో అనూహ్య స్పందన లభించింది. ఈ సభల్లో ప్రత్యేక అధికారులుగా తహసిల్దార్ పద్మ, పంచాయతీరాజ్ ఏఈ, పాల మోహన్, ఎంపీడీవో యాదగిరి గౌడ్, సూపరిండెంట్ ప్రదీప్ కుమార్ లతోపాటు కొండపాక గూడెం గ్రామపంచాయతీ నందు ప్రజా పాలన గ్రామసభలో సర్పంచ్ కోమ్మనబోయిన మల్లేష్ యాదవ్ టీం సభ్యులు అగ్రికల్చర్ ఏవో గిరి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సంతోష్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ ఏఈ చంద్రశేఖర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్. తరుణ్ ఈసీ రాంబాబు టెక్నికల్ అసిస్టెంట్ నరసింహారెడ్డి అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

మొదటిరోజు 441 దరఖాస్తుల స్వీకరణ: ప్రజా పాలన గ్రామసభలు 28 నుంచి ఆరో తేదీ వరకు జరిగే సభల్లో మొదటి రోజు గురువారం మండల పరిధిలోని భాజకుంట 114 చెరువుగట్టు 169 కొండపాక గూడెం, 72, గోపులాయపల్లి 90 మొత్తం 441 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో యాదగిరి గౌడ్ పేర్కొన్నారు.

నకిరేకల్: అరులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం చె పెట్టిందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. గురువారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 9, 10వ వార్డులలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారెంటీ పథకాలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు. ప్రజాప్రతినిధులు. ఆయా వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను ప్రారంభించిన ఎంపీపీ: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిందని నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీ దేవిగంగాధరరావు తెలిపారు. గురువారం మండలంలోని గోరెంకలపల్లి, మోదినిగూడెం గ్రామాల్లో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎంపీపీ ప్రజాపాలన కార్యక్రమంను ప్రారంభించి మాట్లాడారు. ప్రజలందరూ తమ గ్రామ పంచాయితీలో నే ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో. తహశీల్దార్, ఎంఈవో. విద్యుత్, పీఆర్ ఏఈలు. పంచాయితీ కార్యదర్శులు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్: పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం, మండలంలోని వెంబావి గ్రామాలలో గురువారం అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మున్సిపల్ కమీషనర్ మందడి రామదుర్గారెడ్డి, మండల ప్రత్యేకాధికారి ఖాజా నాజీం అలీ, తహసీల్దార్ జి .దశరథ, ఎంపీడీఓ, బి.లాజర్, జెడ్పీటీసీ ధనమ్మ యాదగిరి గౌడ్, తాళ్ల వెల్లంల ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య, వేంబాయి, తాళ్ల వేలంల సర్పంచులు అద్దెల నర్సిరెడ్డి, జనగాం రవీందర్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, చిట్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, అద్దెల లింగారెడ్డి, ఆవుల యాదయ్య ఎడ్ల మహాలింగం, ఇబ్రహీం ,బొబ్బల రాంరెడ్డి పాల్గొన్నారు.

46,428 కుటుంబాలు.. 23,593 దరఖాస్తులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజా సంక్షేమం, అభివృద్ధి, మెరుగైన పాలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. తొలి రోజు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న 118 గ్రామపంచాయతీలు, 29 మున్సిపాలిటీ వార్డులలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో జిల్లా వ్యాప్తంగా ఉన్న 118 గ్రామ పంచాయతీలు, 29 మున్సిపాలిటీ వార్డులకు సంబంధించిన 46,428 కుటుంబాల నుండి 23,593 దరఖాస్తును అధికారులు స్వీకరించారు.

డాక్టర్ పుల్లారావుకు ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డు



నవతెలంగాణ-నల్లగొండ టౌన్

నల్లగొండ పట్టణానికి చెందిన డాక్టర్ పుల్లారావు నేషనల్ ప్రెసిడెంట్ అప్రిసియేషన్, ప్రెస్టీజ్ అవార్డు అందుకున్నారు. గురువారం కేరళలోని త్రివేండ్రం పట్టణంలో జరిగిన 98వ అఖిలభారత ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డు అందుకున్నాడు. ఈ కార్యక్రమానికి కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి విజయన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి సామాజిక కార్యక్రమాలకు తమ ద్వారా అందించినటువంటి సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును ఐఎంఏ నేషనల్ అధ్యక్షులు సుజిత్ కుమార్ అగర్వాల్, మాజీ అధ్యక్షులు ఆనందప్రసాద్, అశోక్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. గతంలో కూడా ఈయన గవర్నర్, ఐఎంఏ నేషనల్ ప్రెసిడెంట్, నేషనల్ స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్‌ల, చేతుల మీదుగా అనేక సేవా కార్యక్రమాలు చేయడం వలన సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకొని అనేక అవార్డ్స్ అందుకున్నారు. అటు ప్రభుత్వ పరంగా ఇటు ప్రైవేట్ పరంగా, సేవా దృక్పథాన్ని చాటుకుంటున్నారు. వారు అనేక సంవత్సరాలుగా ఐఎంఏ, లైన్స్ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ స్పోర్ట్స్‌క్లబ్స్ వాకర్స్, సీనియర్ సిటిజన్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్, అనేక ఎన్జీవోల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తన పరంపరలు కొనసాగిస్తున్నారు. సందర్భంగా అవార్డు అందుకున్నందుకు పలువురు డాక్టర్లు పలువురు శ్రేయోభిలాషులు వారిని అభినందించినారు. పుల్లారావుకి ఈ అవార్డు రావడానికి డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ గుత్తా సురేష్, డాక్టర్ సంపత్ రావు, గట్టు శ్రీనివాసులు, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ విజయ రావు, డాక్టర్ అలీమ్ ఎంతో దోహదపడ్డారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దయాల్ సింగ్, డాక్టర్ రామకృష్ణ డాక్టర్ రామ్ కిరణ్, డాక్టర్ వసంత కుమారి పాల్గొన్నారు.

'కార్యదర్శులు సమయపాలన పాటించడంలేదు'



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని గ్రామాల్లో సమయపాలన పాటించని గ్రామ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని గురువారం పెద్దవూర ఎంపీడిఓ విజయకుమారికీ తెలంగాణ గిరిజన సంఘంజిల్లా ఉపాధ్యక్షులు రామావత్ నరేష్ నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు కార్యదర్శులు వారి విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదన్నారు. గ్రామ పంచాయతీల్లో ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో అనేక సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ పంచాయతీ ఆఫీస్‌లో ఉండి వారి విధులను నిర్వహించేలా చూడాలని కోరారు.

ప్రజల ఆకాంక్ష మేరకే పరిపాలన సాగాలి



నవతెలంగాణ-మర్రిగూడ

ప్రజల ఆకాంక్ష మేరకే పరిపాలన సాగాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో బెల్ట్ షాపులు లేకుండా ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయం శుభపరిణామమని అన్నారు. బుధవారం జరిగిన సింగరేణి ఎన్నికల్లో సిపిఐ అనుబంధ సంఘమైన ఏఐటియూసీ ఘన విజయం సాధించడం మళ్లీ కమ్యూనిస్టులకు నూతన ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు చలం పాండురంగారావు, బుర్ర శేఖర్, ఎరుకల నిరంజన్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సెలెక్ట్ అయిన పూజకి ఘన సత్కారం



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సెలెక్ట్ అయిన తొమ్మిదవ తరగతి (కృష్ణవేణి టాలెంట్ స్కూల్) విద్యార్థిని వి .పూజ ను ఘనంగా సన్మానించారు. పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, దేవరకొండ స్పోర్ట్స్‌అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటి సభ్యులతో కలిసి శాలువాతో సత్కరించి మెమొంటోనీ అందజేశారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటానని, దేవరకొండ నియోజకవర్గం నుండి పూజ జాతీయ స్థాయికి సెలెక్ట్ కావడం చాలా గర్వించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రస్థాయిలో ఆట ఆడడానికి వెళుతున్నప్పుడు అండర్ 17 స్కూల్ గేమ్స్ కి తాను ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, కరాటే మాస్టర్ శ్రీను, సతీష్ గౌడ్, వెంకటేష్, వంగూరు వెంకటేశ్వర్లు, పౌల్ రాజ్, లక్ష్మణ్, లావణ్య రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, అన్వర్, రజిత, రామ్ చరణ్, మహేందర్, వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మట్ట చెన్నయ్య గౌడ్‌కు విద్య సేవా రత్న అవార్డు



నవ తెలంగాణ-నార్కట్ పల్లి

శ్రీకృష్ణవేణి హైస్కూల్ ఎల్లారెడ్డిగూడెం కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మట్ట చెన్నయ్య గౌడ్ విద్యా సేవా రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి. ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు గురువారం హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాయ గాన సభలో విద్య సేవ రత్న అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారు.

జిట్ట నరసమ్మ మృతి పట్ల సంతాపం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపల్ వర్కర్ జిట్ట నర్సమ్మ (59) మృతి పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అవిశెట్టి శంకరయ్యలు సంతాపం తెలిపారు. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో గురువారం నాడు నరసమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. చిట్యాల మున్సిపల్ వర్కర్ గా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్న నరసమ్మ అనారోగ్య కారణాల వల్ల మరణించటం పట్ల విచారణ వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ వివిధ ప్రజాసంఘాల నాయకులు జిట్ట రమేష్, శ్రీను, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బడుగులకు అండ కాంగ్రెస్ జెండా



నవతెలంగాణ-మునుగోడు

బడుగు బలహీన వర్గాలకు అండ కాంగ్రెస్ జెండా అని టిపిసిసి జనరల్ సెక్రెటరీ పున్న కైలాస్ నేత అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడ్ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి మంత్రి పదవి ఇచ్చి జిల్లా అభిన్న బాటలు వేయాలని కాంగ్రెస్ అదిష్టానానికి విజ్ఞప్తి చేశారు. మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బొల్లం వెంకన్న యాదవ్, సాగర్ల లింగసామి, పందుల. బాస్కర్, ఎండి అన్వర్, పందుల అశోక్, గ్రిగొరి, మందుప్రసాద్, సంపత్ పందుల మల్లేష్, పందుల ఉదయ్ జిట్టగోని సైదులు, పాలకూరి మహేష్, కూరపాటి గణేష్ మునుగోటి శ్రీను, సత్తయ్య, సాగర్, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ ధ్యేయం

నవతెలంగాణ-నార్కట్ పల్లి



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ అన్నారు. గురువారం నాడు పల్లెపాడు గ్రామంలో సిపిఐ 99 వ వార్షికోత్సవాల సందర్భంగా సీనియర్ నాయకులు వనం శివరాములు పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, మండలసహాయ కార్యదర్శి వనం వాసుదేవ్. శాఖ కార్యదర్శి ధార లక్ష్మయ్య, మరియు సంగిశెట్టి శ్రీనివాస్, ఆలకుంట్ల నరసింహ ,మంటి పెళ్లి మల్లేష్ ,దుబ్బ నరసింహ, జల్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం.. అభయ హస్తం



- ప్రజా పాలన ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లాలో 58 టీమ్స్,3425 కేంద్రాల ఏర్పాటు
- అన్ని మౌలిక వసతులతో పాటు కేంద్రాలలో హెల్ప్ డెస్క్ లు
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు.గురువారం స్థానిక 17 వార్డు చింతల చెరువు ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పి. అన్నపూర్ణ, ఏ.ఎస్.పి నాగేశ్వర్ రావుతో కలసి జిల్లాకలెక్టర్ ఎస్. వెంకట్రావ్ పాల్గొని ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజా పాలన కార్యక్రమాల్లో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ లక్ష్మి ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలపై ప్రజల నుండి ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. పేదలకు అభయ హస్తం పథకాలు ఒక వరంలా మారాయని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు కుటుంభం వివరాలు ఒకే దరఖాస్తులో నమోదు చేసి అందచేయాలని, అదేవిదంగా అనివార్య కారణాల వలన అందచేయకపోతే మున్సిపల్, గ్రామ పంచాయతీ లలో అందచేసి తప్పక రసీదులు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. మహాలక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలకు ప్రతి నెల రూ.2500 ఆర్థిక సహాయం అలాగే గ్యాస్ రూ.500 లకు అందిస్తామని అలాగే రైతు భరోసా పథకం ద్వారా రైతులు, కౌలు రైతులకు ఏటా ఎకరానికి రూ. 15 వేలు అందుతాయని అన్నారు. అదేవిదంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందుతుందని తెలంగాణ ఉద్యమంలో అమరులు, ఉద్యమ కారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం అందిస్తామని అన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి నెల కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ వార్డులలో 28 నుండి జనవరి 06 వరకు ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాల్లో ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ప్రజాపాలన ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లాలో జిపిలు, మున్సిపాలిటీ కలుపుకొని 58 టీమ్స్ ఏర్పాటు చేసి 3425 కేంద్రాలను చేపట్టామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ముందుగా ప్రజా పాలన లో సి.ఎం. ప్రతిజ్ఞ సందేశం పత్రం ను గ్రామ సభా సమక్షంలో చదివి వినిపించారు.మున్సిపల్ చైర్ పర్సన్ పి. అన్నపూర్ణ , వార్డు కౌన్సిలర్ భారత్ మహాజన్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారురి.ఈ సమావేశంలో స్పెషల్ అధికారి జెడ్.పి సి.ఈ.ఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ రామనుజుల రెడ్డి, పి.డి. మెప్మా రమేష్ నాయక్, డి.యస్.పి. రవి, మెడికల్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎర్ర జెండా ముద్దుబిడ్డ శ్రీనివాసరావు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-మునగాల

ఎర్రజెండా ముద్దుబిడ్డ సిపిఎం నాయ కులు పోటు శ్రీనివాసరావు జీవితం ఆ దర్శమని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు. గురువారం కొక్కిరేణి గ్రామంలోని పోటు శ్రీనివాస రావు సంస్మరణ సభను నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీనివాసరావు మిలిటెంట్ కార్యకర్తగా ఎర్రజెండా పట్ల అసంచలమైన విశ్వా సం కలిగిన నాయకుడని చెప్పారు. ప్ర జల విశ్వాసం కల్గిన గొప్ప నాయకుడ ని కొనియాడారు. పుట్టిన ప్రతి మనిషి గిట్టక తప్పదని తన జీవితకాలంలో ప్రజా సమస్యలపై పనిచేసే వ్యక్తులు చిరస్మరణీయులని తెలిపారు. శ్రీనివాస రావు మృతి సిపిఎం పార్టీకి ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి తీవ్ర నష్టమని ఆవేదన వ్యక్తం చేశార సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు అ ధ్యక్షత జరిగిన ఈసభలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల మేదర మెట్ల వెంకటేశ్వరరావు,మట్టిపల్లి సైదు లు, బుర్రి శ్రీరాములు, వ్యవసాయ కార్మి క సంఘం జిల్లా అధ్యక్షులు ములకల పల్లి రాములు, సిపిఎం జిల్లా కమిటీ స భ్యులు దేవర వెంకటరెడ్డి, జుట్టు కొండ బసవయ్య, సిపిఎం మండల కార్యదర్శి చంద చంద్రయ్య, కోదాడ మేళ్లచెరువు పార్టీ మండల కార్యదర్శులు మిట్ట కదు పుల ముత్యాలు,వట్టేపు సైదులు, కొక్కి రేణి గ్రామ మాజీ సర్పంచ్ ఒక్కవంతల ప్రభాకర్ రావు, రావులపెంట వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంభ య్య,ఉప సర్పంచ్ రావులపెంట బ్ర హ్మం, మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య,గల్లా సుధాకర్, ఇంటూరు హుస్సేన్, ములకలపల్లి సైదులు, యా నాల సోమయ్య, పోటు గోపాలరావు, మేడేపల్లి ప్రసాద్,పోటు పుల్లయ్య, తది తరులు పాల్గొన్నారు. అంతకుముందు శ్రీనివాసరావు చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఇక వీడ్కోలు..!



- ముగిసిన మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతక్రియలు
- పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర కోటేశ్వరరావు అంత్యక్రియలు అశ్రునివాళ్ల మధ్య కొనసాగింది వేలాదిమంది అభిమానులు కార్యకర్తలు తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అతని తనయుడు సిద్దార్థ పాడి మోసారు అంతకుముందు కుర్ర విష్ణు మృత దేహాన్ని చూసి సిద్దార్థ కన్నీట పర్వతం అయ్యారు. పట్టణంలోని బంగారుగడ్డ నుంచి ప్రత్యేక వాహనంలో రాజీవ్ చౌక్ మీదుగా హిందూ స్మశాన వాటిక వరకు ఊరేగింపు చేశారు. హిందూ సాంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. దారి పొడవున వేలాదిమంది కార్యకర్తలు అభిమానులు పార్థివదేహం వెంట నడిచారు. జనాలతో రోడ్ అంతా జన సముద్రమైంది. ప్రతి ఒక్కరు కన్నీటితో వీడ్కోలు పలికారు. నిత్యం పేద ప్రజల కోసం పనిచేసే కుర్రా విష్ణు ఇక లేడని విషయాన్ని జీర్ణించుకోలేక కంటతడి పెట్టిన వారిని చూసి చలించి పోయారు.



ఆన్లైన్, రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరించాలి

- ఆర్డీవో కార్యాలయంలో డివైఎఫ్ఐ వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆన్లైన్ దరఖాస్తు కు అవకాశం కల్పించి, రేషన్ కార్డు దరఖాస్తు కూడా తీసుకోవాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ జిల్లా అధ్యక్షులు రవినాయక్ మాట్లాడుతు ప్రజాపాలన అభయహస్తం కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించలన్నారు. ఇతర ప్రాంతాలకు జీవన ఉపాధి కోసం వెళ్లిన వారికి ఉపయోగ కరంగా ఉంటుందని లేకపోతే వారు వీటి కోసం ఎంతో వ్యయ ప్రయాసలు చేయవలసి వస్తుందని అటువంటి వారి తరుపున వేరేవారు దరఖాస్తు చేయవచ్చుని చెపుతున్న వాటికి సంబందించిన పత్రాలు లేకపోయినా ఇబ్బంది ఉంటుందని వారి విషయం లో ప్రభుత్వం పెద్దమనుసు తో ఆలోచించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పటివరకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని దానితో కార్డు లేనివారు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని, వారికీ రేషన్ కార్డు దరఖాస్తు కోసం అభయహస్తం ఫార్మ్ లో మరో కాలం కేటాయించాలన్నారు, అన్ని గ్రామపంచాయతీ లలో గ్రామ సభ చివరిరోజు నిర్వహించిన నేటి నుండి దరఖాస్తులు స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు వదూద్,ఎస్ ఎఫ్ ఐ డివిజన్ అధ్యక్షులు జగన్,నాయకులు ఆశీర్వాదం,మోహన్, రామలింగయ్య,దేవిలాల్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

- కార్యకర్తలకు గాయం ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీని అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి అన్నారు గురువారం పట్టణంలోని 28 వార్డుకు చెందిన పలువురు యువకులు ఉపేందర్ రెడ్డి ని కలిసి మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా గాయం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు సైనికులుగా పనిచేసే కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారని, కాంగ్రెస్కు కార్యకర్తల శ్రమను పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు గట్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీలను అమలు చేస్తుందని, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు వార్డుల్లో గ్రామాల్లో దరఖాస్తులు అందజేసి పథకాల కోసం దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు ఇన్చార్జి బబ్బి, అలుగుబెల్లి వినయ్ రెడ్డి అంబటి శ్రీనివాస్, సయ్యద్ ఫరూక్, ఖలీల్ తదితరులు ఉన్నారు.

రైతుబంధు సాయం వెంటనే విడుదల చేయాలి

- సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు కేశ శంకర్ యాదవ్

నవతెలంగాణ-నిడమనూరు

రైతుకు పెట్టుబడి సహాయం కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తానన్న రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు కేశ శంకర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం సుమారు పదివేల కోట్లు రైతులకు అందించేందుకు సమకూర్చిన నిధులు కూడా ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేయకపోవడం విచారకరమని దీనిపై రైతులకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 7న ప్రతి రైతు ఖాతాలో ఎకరాకు 15 వేల రూపాయలను జమ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కనీసం పంట పెట్టుబడి సహాయం అందించలేకపోవడం రైతుల పట్ల ప్రభుత్వంకున్నా చిత్తశుద్ధి ఏంటో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికే అనేకమంది రైతులు అప్పులు తీసుకొచ్చి వ్యవసాయ సాగుకు అవసరమైన ఎరువులను కొనుగోలు చేస్తున్నారని దీని ద్వారా రైతులపై భారం పడుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. వీలున్నంత త్వరగా రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారు.

ఇరిగేషన్ శాఖపై సమీక్షా సమావేశం

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వరం ప్రాజెక్టు బస్వపూర్ రిజర్వాయర్, ప్యాకేజీ 16 కాలువ, బునియాదిగాని కాలువ, పిల్లైపల్లి, ధర్మారెడ్డి పల్లీ, భీమలింగం కాలువ పనుల పురోగతి, వాటికి సంబంధించిన భూసేకరణ వివరాలను, ఇరిగేషన్ శాఖ పనులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఏ భాస్కరరావు, నీటి పారుదల శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్, కెనాల్ పనులకు సంబంధించిన భూసేకరణ పనులపై తగు సూచనలు సూచించారు. బునియాధిగాని కాలువ 42 కిలోమీటర్ వరకు మరియు 42 కె ఎం నుండి 98 కె ఎం వరకు పెండింగ్ పనుల అంచనా ప్రతిపాదనలను, పిల్లైపాలీ మరియు ధర్మారెడ్డి పల్లీ కాలువ సమగ్రమైన ప్రతిపాదనలను తయారుచేసి పంపాలని సూచించారు. నృసింహ సాగర్ ముంపు గ్రామమైన బి ఎన్ తిమ్మాపురం కు సంబంధించిన గ్రామ కంఠం భూసేకరణ కొరకు 110 కోట్లు, వ్యవసాయ భూముల నష్టపరిహారం కొరకు 102.48 కోట్లు, హుస్సైనబాద్ ఆర్ అండ్ ఆర్ కాలనీ కొరకు 50 కోట్ల నిధులు అవసరమని అధికారులు నివేదించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రాజెక్టు ఎస్ఈ శ్రీనివాస్, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి జగన్నాధ రావు, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, ఈఈ ఇరిగేషన్ 9 11, ఎస్ డి సి అధికారులు, నీటి పారుదల శాఖడి ఈ ఈ, ఏ ఈ ఈ స్థాయి ఇతర సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ కోరారు. గురువారం పట్టణంలో నిర్వహించిన ఆ పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హామీలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం, ఎన్నికలలో ఇచ్చిన హామీలు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని, నిరుపేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ, రైతాంగానికి ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ, కౌలు రైతులకు ఇచినటువంటి హామీలు, ఎరువులు, పురుగుల మందుల పై రాయితీల హామీలను సత్వరమే అమలు చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చినటువంటి 412 రకాల హామీలు అమలు చేయాలని కోరారు. ఈ సమావేశం లో సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు , పిక్క గణేశ్, జూకంటి పౌలు, నల్లమాస తులసయ్య, దాశి శంకర్, సుదగాని సత్య రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ అండ్ పీజీ కళాశాలల కోశాధికారిగా దరిపల్లి ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మహాత్మా గాంధీయూనివర్సిటీ అనుబంధంగా ఉన్న డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఉమ్మడి నల్గొండ జిల్లా కోశాధికారిగా భువనగిరి లోనిశ్రీ సాయికృప డిగ్రీ ,పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మహాత్మా గాంధీ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఉమ్మడి నల్గొండ జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు ఎస్వీ సీ ప్రకాశ్, కేజీ టు పీజీ విద్యాసంస్థల రాష్ట్ర కన్వీనర్ జి. రమణారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి సూర్యనారాయణ రెడ్డి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో గల కళాశాలల కరస్పాండెంట్స్, వివిధ కళాశాలల మేనేజ్మెంట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా డిగ్రీ కళాశాల యాజమాన్యం ఎం సుభాష్ రెడ్డి, పి భాస్కర్ రావు, సిహెచ్ ప్రభాకర్, బి సుభాష్ రెడ్డి, బి శంకరయ్య, ఇ శ్రీశైలం, సిహెచ్ సత్యం గౌడ్, పి రాజు, వి.సైదులు, ఇ నాగయ్య ఏ వంశీధర్ రెడ్డి ఏ ప్రభాకర చారి లకు కృతజ్ఞతలు తెలిపారు.

అవిశ్వాసం పెట్టాలని కలెక్టర్ కు వినతి



నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఆయన కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గత కొన్ని రోజులుగా పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాసం పెడతారు అన్న చర్చ నిజమైంది. అవిశ్వాసం పెట్టాలని జిల్లా కలెక్టర్ కి సంతకాలతో కూడిన వినతిపత్రం మున్సిపల్ కౌన్సిలర్లు అందజేశారు. మున్సిపాలిటీలో 35 మంది వార్డులు ఉండగా 27 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం కోసం సంతకాలు చేశారు. మున్సిపల్ చైర్పర్సన్ గా సామినేని ప్రమీల ఎన్నిక చేయనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, పాండురంగారావు, వార్డు కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, పెండెం వెంకటేశ్వర్లు, కోట మధు, కమదను చంద్రశేఖర రావు, సామినేని నరేష్, మదర్ , సుశీల తదితరులు పాల్గొన్నారు.

3న సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం

పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



జనవరి 3న నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా విస్తృస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు . గురువారం మునుగోడు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మునుగోడు మండల కమిటీ సమావేశం నిర్వహించిన అనంతరం ఏర్పాటుచేసిన విలేకలా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికలలో ప్రకటించిన ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలనివారు అన్నారు.గత ప్రభుత్వం హయాంలోఎన్నికల ముందు ఇచ్చిన హామీలనుఅమలు చేయకపోవడం వలనప్రజలు బిఆర్ఎస్ ను ఇంటికి పంపారనివారు అన్నారు.పెండింగ్ ఇతర పనులను,పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలనివారు అన్నారు. మునుగోడు ప్రాంత సమస్యలపై పోరాటం చేసేది కమ్యూనిస్టులేననివారు అన్నారు. రైతుబంధు, రుణమాఫీ, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహలక్ష్మి లాంటి సంక్షేమ పథకాలుకాకుండాఇతర సంక్షేమ పథకాలు కూడాపేద ప్రజలకు అందే విధంగా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శిలు, జిల్లా ప్రజా సంఘాలఫ్యాక్షన్ కమిటీ సభ్యులుహాజరు కావాలి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుజూలకంటి రంగారెడ్డిహాజరవుతున్నారని అందరూ తప్పకుండా హాజరుకావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, సిపిఎం చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్,సాగర్ల మల్లేష్, యాస రాణి శ్రీను, యాట యాదయ్య, బోడ రాములుదొండ వెంకన్న పాల్గొన్నారు.



పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం

నవతెలంగాణ-దేవరకొండ

పెండింగ్ స్కాలర్షిప్ ,మెస్ చార్జీలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 7792 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని, సంక్షేమ హాస్టల్లో బకాయిలో ఉన్న మెస్చార్జీలు విడుదల చేయాలని, తెలంగాణ నూతన ప్రభుత్వం పెంచిన మెస్ కాస్మోటిక్ చార్జీలు అమలు చేయాలని కోరారు మహాలక్ష్మి పథకంలో భాగంగా పేద విద్యార్థులకు బస్ పాస్ ఉచితంగా అందించాలని, రాష్ట్రంలో అద్దె భవనాలలో ఉన్న గురుకులాలు, కస్తూర్బాలు, సంక్షేమ హాస్టల్ లకు సొంతభవనాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. హాస్టల్లో చదువుకున్న విద్యార్థులకు ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు అందించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కృష్ణ, అనిల్, కోటేష్, అఖిల్, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు నెల రోజులకు పొడిగించాలి

సీపీఐ(ఎం) జిల్లాకమిటి సభ్యులు కొండేటి శ్రీను



నవతెలంగాణ-నిడమనూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు గడువు తేదీని ఈనెల 28 నుండి జనవరి 6 తేదీ వరకు మాత్రమే నిర్ణయించడం సరి అయింది కాదని నెలరోజుల గడవు పొడిగించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ పేదలకు కావలసిన ఆరు గ్యారెంటీలకు నిర్దీత గడువు ప్రకటించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని దరఖాస్తు ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగించాలని వారు కోరారు.రాజకీయ జోక్యం లేకుండా అర్హులు అయిన పేదలకు అందే విదంగా చూడాలని అన్నారు. ప్రభుత్వం నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొంటున్నప్పటికి అధికారులు మాత్రం ఈనెల 28 నుండి జనవరి 6 తారీకు వరకు మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడతాయని చెప్పడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తుందని వారన్నారు. మేజర్ గ్రామపంచాయతీలకు ఒకరోజు సాధ్యం కాదు కాబట్టి దరఖాస్తు స్వీకరణకు నెల రోజులు సమయం ఇవ్వాలని వారు సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురవయ్య కుంచం శేఖర్ కోదండ చరణ్ రాజు ముత్యాల కేశవులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

దరఖాస్తుల గడువు నెల రోజులకు పొడిగించాలి

నవతెలంగాణ-నాంపల్లి

ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు గడువు తేదీని ఈ నెల 28 నుండి జనవరి 6 తేదీ వరకు మాత్రమే నిర్ణయించడం సరి అయింది కాదని, నెలరోజుల గడవు పొడిగించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మండల కమిటీ సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కావలసిన ఆరు గ్యారెంటీలకు నిర్ణీత గడువు ప్రకటించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దరఖాస్తు ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగించాలని అన్నారు. రాజకీయ జోక్యం లేకుండా అర్హులు అయిన పేదలకు ప్రభుత్వ పథకాలు అందే విదంగా చూడాలని అన్నారు. ప్రభుత్వం నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొంటున్నప్పటికి అధికారులు మాత్రం ఈనెల 28 నుండి జనవరి 6వ తేదీవరకు మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడతాయని చెప్పడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తుందని వారన్నారు. మేజర్ గ్రామపంచాయతీలకు ఒకరోజు సాధ్యం కాదు కాబట్టి దరఖాస్తు స్వీకరణకు నెల రోజులు సమయం ఇవ్వాలని వారు సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పల్లెటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు జాబ్ మేళా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పనకై నేడు అవగాహన సదస్సుతోపాటు ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించుటకై ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు ఆన్లైన్ గూగుల్ మీట్ ద్వారా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పనాధికారి పద్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఐటిఐ, ఇంటర్, డిగ్రీ చదివి 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉన్న స్త్రీ, పురుషులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటాతో గూగుల్ మీట్ లింక్ meet.google.com హాజరుకావాలని పేర్కొన్నారు.

నేటి నుండి ఆసరా పింఛన్ల పంపిణీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా వృద్ధాప్య, వికలాంగుల, వితంతు, చేనేత, గీత కార్మికులకు అందించే ఆసరా పింఛన్లను నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు పంపిణీ చేస్తున్నట్లు డిఆర్డిఓ పిడి. కాలిందిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూచించిన తేదీల్లోగా పింఛన్ దారులు సంబంధిత తపాల శాఖ ద్వారా పింఛన్లను పొందాలని తెలిపారు.

వీరస్వామి మృతి బాధాకరం: మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు అప్పనాల వీరస్వామి మృతి బాధాకరం నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్అన్నారు. గురువారం ఆయన మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పిటిసి మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ గౌడ్, మునుకుంట్ల వెంకట్ రెడ్డి కడారి తిరుపతయ్య యాదవ్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, ఎర్ర కృష్ణ, అప్పనాల తిరుమల్, అప్పనాల రాజేష్, వార్డ్ మెంబర్ కడారి శ్రీను, బొడ్డుపల్లి శంకరయ్య, బొడ్డుపల్లి ఏడుకొండలు, లింగంపల్లి యాదయ్య, పగిళ్ల చంద్రయ్య, గుండాల వెంకట్ యాదవ్, పగిళ్ల అంజి, జబ్బు రామలింగం, పగిళ్ల లక్ష్మయ్య, సురకారపు శేఖర్ గౌడ్, కడారి మల్లేష్ యాదవ్, పగిళ్ల శ్రీను, భీనమోని శివ యాదవ్, హరికృష్ణ, రాందాస్ ఉన్నారు.

ఎఫ్ఎంఆర్ఏఐ జెండావిష్కరణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎఫ్ఎంఆర్ఎఐ ఆవిర్భవించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం నల్గొండలో తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్, యూనియన్ (సీఐటీయూ) ఆధ్యక్షుడు చెరిపల్లి నిరంజన్ ఆధ్వర్యంలో మెడికల్ స్టాకిస్ట్ పాయింట్ ప్రకాశం బజార్ వద్ద ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు కోటా సుధాకర్ చే ఎఫ్ఎంఆర్ఎఐ జెండా ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మిక చట్టాల్లో వస్తున్న మార్పులకి వ్యతిరేఖంగా మందులపై ఉన్న అధిక ధరలు తగ్గించాలని, మందులు, మందుల పరికరాల పై ఉన్న జి యస్ టి నీ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల రవికుమార్, కోశాధికారి పోలా రమేష్, ఉపాధ్యక్షులు సిహెచ్. మహేష్ గౌడ్, సిహెచ్. అనిల్ కుమార్, ఉప కార్యదర్శి సోమస్వామి, కార్యవర్గ సభ్యులు రాంబాబు, నరేష్, వెంకటేష్, తాజుద్దీన్, సభ్యులు పాల్గొన్నారు.

రాములును పరామర్శించిన పల్లె రవి కుమార్

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన మర్రిగూడ ఆంధ్రప్రభ రిపోర్టర్ కొంపల్లి నాగరాజు గౌడ్ తండ్రి కొంపల్లి రాములు గతవారం రోజుల క్రితం వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో ఎడమ చేతి మనికట్టు విరిగింది. గురువారం విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ వట్టిపల్లి గ్రామానికి వెళ్లి రాములు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు పందుల రాములు గౌడ్, రాజు పాల్గొన్నారు.

పాల్వాయి గామయ్యకు ఘన సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

ఈ నెల 27న నకిరేకల్ టిఎన్జివోస్ యూనిట్ కు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికైన తెలంగాణ వసతి గృహం సంక్షేమ అధికారి పాల్వాయి గామయ్యను జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం కోశాధికారి కారి కోళ్ల బాలకృష్ణ గురువారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఘన సన్మానం చేశారు. దేవరకొండ వసతి గృహాల పర్యవేక్షణ నిమిత్తం వెళుతున్న ఇంచార్జి ఏబిసిడబ్ల్యూఓ, తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు పాల్వాయి గామయ్యను ఆశ్రమ పాఠశాల వసతి గృహానికి ఆహ్వానించి, సిబ్బంది చేత హృదయ పూర్వక శుభాభినందనలు తెలియజేస్తూ ఘన సన్మానం చేశారు.

స్వాతంత్ర్యం తేవడంలో కాంగ్రెస్ కీలకపాత్ర

- షైఓవర్ నుంచి పానగల్ వరకు భారీ ర్యాలీ
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాలు

నవతెలంగాణ-నల్గొండ టౌన్



దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ అని పట్టణ అధ్యక్షులు గుమ్మలమోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని షైఓవర్ నుంచి పానగల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండావిష్కరణ చేశారు. పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కటింగ్, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ 1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మంది తో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. 50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని చెప్పుకొచ్చారు. గాంధీ, నెహ్రూల కలయిక ఈ దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు. వేలాది మంది త్యాగం, వారి జైలు జీవితం వారి నిస్వార్థ సేవతోనే నేడు మనం స్వతంత్ర దేశంలో అన్ని హక్కులను అనుభవిస్తూ జీవిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ 139 ఏళ్లుగా ఈ దేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నెలదొక్కుకుందంటే ఆ పార్టీ మూల సిద్ధాంతాలు.. పార్టీలోని నాయకులు కారణమన్నారు. సోనియమ్మ, పీవీ, మన్మోహన్, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లాంటి వాళ్ళ దేశం కోసం నిరంతరం శ్రమించారని, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు తీసుకెళ్లి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య ఎంపీపీ మనిమద్ది సుమన్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దేవరకొండ: దేశానికి స్వాతంత్రం ఇవ్వడంతో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం దేవరకొండ పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీ నల్లగా సుజాన్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వత్య దేవేందర్ నాయక్, సిరాజ్ ఖాన్, న్యాయవాది గౌరీ శంకర్, ముక్కమాల వెంకటయ్య గౌడ్, డాక్టర్ వేణుధర్‌రెడ్డి, యూనుస్, రుక్మారెడ్డి, కోర్ర రామ్‌సింగ్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ 138వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలో జెండా ఎగరేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్, పాల ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్లపల్లి నర్సిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కిలారి మురళి యాదవ్, నియోజకవర్గ ప్రధానకార్యదర్శి ఐయితగోని సతీష్ గౌడ్, వూరే వెంకన్న బొడ్డు వెంకట్, నడ్డి లక్ష్మయ్య, కోటఅంజి, నడ్డి ఆంజనేయులు,పాకాల అంజయ్య, శేఖర్ చిన్ని, రఘు, అంజి, రాజు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దామరచర్ల: కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆపార్టీ ఆధ్వర్యంలో దామరచర్లలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్, దామరచర్ల సర్పంచ్ బంటు కిరణ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర నాగు నాయక్, కందుల శ్యామ్ సుందర్ రెడ్డి, అన్నెం బ్రదర్స్ గోపాల్, కొమ్ము దాసు, మోహన్ రెడ్డి, విజయ్, ఓర్సు వెంకటేశ్వర్లు, చందల సాధనందం, ఓర్సు బిక్షం, దారగని జనార్దన్, దుర్గ, రమణ, కుర్ర నాగరాజు, సుభాని, గాలిబు, శంభయ్య మధు వేణు మధు సందీప్ పాల్గొన్నారు.

కేతపల్లి: మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవంను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేతపల్లి స్థానిక ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలవేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోఎంపీపీ, పెరుమాల్ల శేఖర్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు నకిరెకంటి మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ జటంగి వెంకట నర్సయ్య, కిసాన్ సెల్ కోఆర్డినేటర్ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కోట పుల్లయ్య, గ్రామ శాఖల అధ్యక్షులు, బయ్య ముత్తయ్య, గుర్రం సైధి రెడ్డి, సుంకరి కేశయ్య రమేశ్, మాజీ ఎంపీటీసీ మట్టి సల్మాన్, ఎస్ యస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ యాదవ్, ఎన్ ఎస్‌యుఐ నాయకులు మున్న అశోక్ కుమార్, అయితగొని వెంకట్, వీరయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరిసాగర్: మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షులు రమావత్ కృష్ణ నాయక్ పూలమాల వేసి, కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాగం పెద్దిరెడ్డి కాంగ్రెస్ పార్టీ దేశం కోసం చేసిన సేవలను గుర్తు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జటావత్ లాలు నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, స్థానిక సర్పంచ్ శ్రావణ్ కుమార్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆంగోత్ బాలు నాయక్, కెళావత్ నగేష్ నాయక్, వట్టాల శ్రీనివాస్ గౌడ్ ,అనుముల సాలయ్య, జవహర్ నాయక్, నాగెండ్ల భాస్కర్ రెడ్డి, అక్రమ్ ,పిట్టల కృష్ణ ,పాండు నాయక్,తారాసింగ్, శ్రీరాములు, బొమ్ము సాయి, నరేష్ నాయక్, హరి, సురేష్, నెహ్రూ, నాగార్జున రెడ్డి, జాను, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి, టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల నాయకులు రాందాస్ శ్రీనివాస్, మర్రిగూడ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, జమ్ముల వెంకటేష్, సత్తిరెడ్డి, సిరిపంగి శ్రీనివాస్, చాపల రవి, గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

కేతెపల్లి: అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలని ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ ఇట్టి కార్యక్రమమును కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం రోజు ప్రారంభించడం చాలా శుభ దాయకం అని టీపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి యూసఫ్ జానీ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాట్లాడారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారులకు06 గ్యారెంటీ స్కీములను అందిస్తామని టిపిసిసి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి యూసఫ్ జానీ తెలిపారు.

వేములపల్లి: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్రనాయకులు బొంగర్ల వినోద్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చులకూరి కోటేష్, దైద గిరి, పులి రాజా, దైద శ్రీకాంత్, మనోజ్, మధు, పుట్టల సురేష్, సైదులు, శ్రీను పాల్గొన్నారు.

నిడమనూరు: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరుగ్యారంటీ పథకాల ద్వారా నిరుపేదలకు ఒక భరోసా కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవల్లి రంగ సాయి రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా ఆయన జండా ఎగరవేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అంతటి సత్యం పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్ ఎంపీటీసీ విశ్వనాధుల రాణి రమేష్ యూత్ విభాగం మండల అధ్యక్షుడు సర్పంచ్ నర్సింగ్ విజయ్ కుమార్ బొమ్మ నరహరి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్: నకిరేకల్ పట్టణ కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం జెండా ఆవిష్కరించి స్థానిక మెయిన్ సెంటర్లో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీ దేవిగంగాధర్రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్: చిట్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవంను గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఎగురవేసి మాట్లాడారు. పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, ఎద్దులపురి క్రిష్ణ. ఎస్కె. ఇబ్రహం, రెముడాల లింగస్వామి, రెముడాల మధు, సాగర్ల గోవర్ధన్, గంగాపురం గణేష్, ముబీన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం



రామన్నపేట..

నవతెలంగాణ-రామన్నపేట

138 సంవత్సరాల వయసు కలిగిన కాంగ్రెస్ పార్టీ దేశంలో అనేక అద్భుతమైన విజయాలను సొంతం చేసుకుందని, భారత స్వాతంత్ర ఉద్యమంలో ముందుండి పోరాడిందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు మండల కేంద్రంలో భవాని సూపర్ మార్కెట్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాణ త్యాగాలను చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరి రెడ్డి మల్లారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, రామన్నపేట జడ్పిటిసి లక్ష్మి జగన్మోహన్, స్థానిక సర్పంచ్ శిరీష పృథ్వీరాజ్, ఎంపీటీసీ వనం మొహమ్మద్ రెహాన్, నాయకులు జింకల ప్రభాకర్, మందడి రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి రాజా రెడ్డి, పూస బాలకిషన్, మొహమ్మద్ అక్రమ్, జెల్ల వెంకటేష్, కొత్తపల్లి అబ్రహం కుమార్, మొహమ్మద్ నాసర్, కేశవదాసు వెంకటేష్, గోదాసు భాస్కర్, అయ్యాడపు నర్సిరెడ్డి, మినుముల సందీప్, బట్టె సంతోష్, పల్లపు రవి, మహిళా మండల అధ్యక్షురాలు గాదె శోభ రాణి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుక శివ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్జాల మహేష్ రెడ్డి ఎం ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు మోటె క్రాంతి, ఎండి అజార్, లవణం సాయి, అనిల్, గోదాసు సాయి, గంగాపురం ప్రవీణ్, శేఖర్, లెంకల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్: కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవంను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా



రాజాపేట...

నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులను శాలువా, పూలమాలతో పలువురిని సత్కరించారు. ఈ సందర్భంగా పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కైరంకొండ వెంకటేష్, ఈరపాక నరసింహ, పచ్చల జగన్మోహన్, వడిచెర్ల కృష్ణయాదవ్, నాయకులు బీస్కుంట్ల సత్యనారాయణ, దేవరకొండ నరసింహ చారి, కాలేరు వినోద్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి తాహెర్, ఎండి మజాహర్, ఆబెద్ అలీ, తాడూరి నరసింహ ముల్లానిషా, డాకూరి ప్రకాష్, వాసం జీవన్, పెంట అర్జున్, జంగిటి వినోద్, కాలే నాగరాజు, పార్వతి మల్లేష్, ఎండి లాయిక్ అహ్మద్, మహిళా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

రాజాపేట : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారానే ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడిగి పెంటయ్య గౌడ్, సులువేరు బాలరాజ్ గౌడ్, రాంజీ నాయక్, ఇంజ నరేష్, రాపోలులక్ష్మారెడ్డి, వీరయ్య, సురేందర్, ఐరేనినవీన్ కుమార్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం నిర్వహించారు. సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసినారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఆనందకర విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, ఎంపిటిసి గోళి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, గూడూరు సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్, నాయకులు చెరుకు అచ్చేయ్య గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, బండారు అగమయ్య గౌడ్, ఎర్రం మనోహర్, టంటం రఘు, తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భం పట్టణ కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో పట్టణ కమిటీ అధ్యక్షులు భారత లవ



భూదాన్ పోచంపలి...

కుమార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు హాజరైనారు ఈసందర్భంగ గా.మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్య్రం కోసం ఏర్పడిన భారత జాతీయ కాంగ్రెస్ పరాయి పాలన ను తరిమికొట్టి దేశ నిర్మాణం లో తనదైన పాత్ర పోషించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ ,డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి 10 వార్డు కౌన్సిలర్ మోటె రజిత రాజు గారు,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్తాల వెంకటేష్,తడక గౌరీ శంకర్,కట్కూరి పాండు,చెరుకు అంజయ్య,కర్నాటి బాలరాజు,కీర్తి సంజీవ,సూరపల్లి రాము, గుండు ఉప్పలయ్య,మంగళంపల్లి రాజా రమేష్,సురపల్లి సుధాకర్,పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్,ప్రధాన కార్యదర్శి జినుకల జయసూర్య, దుద్యాల బాలకృష్ణ,మచ్చ శేఖర్,గుండు నవీన్ కుమార్,పెంట నవీన్,చేరాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు .


తుర్కపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలోజెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి,ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ధనవత్ శంకర్ నాయక్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వనజ హన్మంత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నర్సిములు,మండల మహిళా శాఖ అధ్యక్షురాలు చేతన్య రెడ్డి,మండల ఉప అధ్యక్షులు భూక్యా రాజారామ్ నాయక్ బొంత రాములు ,టౌన్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రఘు,తిర్మలాపూర్ ఉపసర్పంచ్ వెంకటేష్, ఆలేరు NSUI అధ్యక్షులు నిఖిల్ గౌడ్ ,బీసీ సెల్ జిల్లా కార్యదర్శి పవన్,జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బానోత్ వినోద్ నాయక్,పసుల సత్యనారాయణ మండల నాయకులు సురేందర్ నాయక్,సురేష్ నాయక్,సెటయ్య,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లపు రమేష్,గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ శ్రీను, నరేష్ వెంకటేష్, బాబు, నారంరెడ్డి, నాయకులు శ్రీ కాంత్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సీనియర్ కాంగ్రెస్ నాయకులను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, పిసిసి ప్రధాన కార్యదర్శి కుమార్ , మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ ,కౌన్సిలర్లు కైరం కొండ వెంకటేష్ ఈరపాక నరసింహ పక్షాల జగన్మోహన్ , వడిచెర్ల కృష్ణ యాదవ్ నాయకులు బీస్కుంట్ల సత్యనారాయణ, దేవరకొండ నరసింహ చారి, కాలేరు వినోద్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి తాహెర్, ఎండి మజాహర్, ఆబెద్ అలీ, తాడూరి నరసింహ ముల్లానిషా, డాకూరి ప్రకాష్, వాసం జీవన్, పెంట అర్జున్, జంగిటి వినోద్, కాలే నాగరాజు, పార్వతి మల్లేష్, ఎండి లయమై, మహిళా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొనడం జరిగింది.

కార్మికులకు అండ ఏఐటీయూసీ జెండా

నవతెలంగాణ-భువనగిరి

నిరంతరం కార్మికుల సమస్యపై పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తూ కార్మికులకు ఏ సమస్య వచ్చిన వారికి కొండంత అండగా నిలిచేది ఏఐటీయూసీ మాత్రమే నని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా నిన్న జరిగిన సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ ఘనవిజయం సాధించింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ భవిష్యత్ కాలంలో సింగరేణి రెగ్యులర్, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పైన యాజ మాన్యంతో చర్చించి



సమస్యలు పరిష్కారం చేయడంలో ఏఐటియుసి ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, ఇంజ హేమలత, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, నాయకులు ముంతాజ్ బేగం, మూల పోచయ్య, కిష్టయ్య, జగన్, జిన్న కృష్ణ, జహంగీర్, బొజ్జ గణేష్ పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరిరూరల్

నూతన సంవత్సరం క్యాలెండర్ 2024 కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిస్నింటి స్టాన్లీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం కలెక్టరేట్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం లో ప్రజలందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెండె శ్రీకాంత్,జిల్లా కార్యదర్శి మజార్,టైగర్ అభేదలి భాయ్,లూర్ధు, సామ్ ,మహేష్ లు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం

నవతెలంగాణ-రామన్నపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం స్వయం ఉపాధికి పెద్ద భరోసా అని, సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా నాయకులు, పిఏసిఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరా చారి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ 18 రకాల కుల వృత్తులు, చేతివృత్తులు విశ్వకర్మ యోజన పథకమునకు అర్హులని, అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, ఫ్యామిలీ ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఫోన్ నెంబర్ తో జత చేసి మీ దగ్గరలోని సిఎస్సి సెంటర్ లో ఆన్లైన్ చేయించాలని ఆయన సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులని గుర్తించి శిక్షణ శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు. ఏ గ్యారెంటీ లేకుండా లోన్లు ఇస్తారని, శిక్షణ కాలంలో రోజుకు 500 రూపాయలు, శిక్షణ పొందిన వారికి పనిముట్లు కొనుగోలు చేయడానికి 15 వేల రూపాయలు, కిట్ ఉచితంగా ఇస్తారన్నారు. మూడు లక్షల లోన్ రెండు విడతలుగా అతి తక్కువ వడ్డీకే అంటే 50 పైసల కంటే తక్కువ వడ్డీకే ఇస్తారన్నారు. ముందుగా లక్ష రూపాయలు మంజూరు చేస్తారని మీరు ఆ లక్ష రూపాయలతో సక్సెస్ ఫుల్ గా వ్యాపారం చేస్తే మిగిలిన రెండు లక్షల రూపాయలు ఇస్తారని ఆయన తెలిపారు.

ఇంటింటికి అయోధ్య పూజిత అక్షితలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గురువారం, ఇంటింటికి అయోధ్య పూజిత అక్షితలు అందనున్నాయి. అయోధ్య పూజిత అక్షతలు పెద్ద కందుకూరు చేరుకున్న సందర్భంగా భక్తులు అక్షింతల కలశానికి ఘనంగా ర్యాలీగా స్వాగతం పలికారు. ముఖ్యఅతిథిగా పెద్ద కందుకూరు సర్పంచ్ భీమగాని రాములు పాల్గొని, టెంకాయ కొట్టి, జండా ఊపి ప్రారంభించారు. అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రతి కుటుంబానికి ప్రసాదంగా పూజిత అక్షింతలు అందజేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

.పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎంపీపీ

నవ తెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని ప్యారారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని కమ్యూనిటీ హాల్ భవనాన్ని గురువారం రోజున ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఎంఈఓ కృష్ణ, సూపరిండెంట్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి, ఉప సర్పంచ్ మచ్చ నవనీత శ్రీధర్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు రాజు, విద్యా కమిటీ చైర్మన్ బాలేష్ యాదవ్, వార్డ్ మెంబర్ లింగా నాయక్, మచ్చ అరవింద్ గౌడ్, భూపాల్ రెడ్డి, నాగేష్, సురేష్ రెడ్డి, గోపి గౌడ్, ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో ఇంజ యాదగిరి అనారోగ్యంతో మృతిచెందాడు. వారి కుటుంబానికి ఇంజ నరసయ్య ఫౌండేషన్ సహకారంతో ఇంజ నరేష్ వారి అంత్యక్రియలకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాల్వపల్లి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్న ఊరిలోని బడి పై యువత మమకారం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలోని యువకుల సహాయంతో పాఠశాల విద్యాభివృద్ధి కోసం ప్రింటర్ ను బహుకరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ప్రద్యుమ్నాచారి గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తము చదువుకున్న బడిని తమే బాధ్యతగా బాగు చేసుకోవాలనే దృక్పథంతో ఉన్న ఊరి మమకారంతో బడి పై ఉన్న ప్రేమతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. విద్య అభివృద్ధి కోసం అందరూ బాధ్యతగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తే అనేక రంగాల్లో అనేక అవకాశాలు అందిపుచ్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రాజన్ బాబు, భద్రయ్య సైదులు, గ్రామ యువకులు వేముల సైదులు, సోమనబోయిన దుఃఖేందర్, కన్నెబోయిన యాదయ్య, నాగరాజు, నరేష్, విష్ణు, మెట్టు మధు, తెల్ల రాజ్ కుమార్, పాపని జయప్రకాష్, నల్ల ప్రసాద్, వేముల వెంకన్న తదితరుల పాల్గొన్నారు.

అనవసరమైన జిరాక్స్‌లు తీసి ఇబ్బంది పడొద్దు..

నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనవసరమైన జిరాక్సులు తీసి ఇబ్బంది పడొద్దని ఎంపీడీవో సరిత అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..దరఖాస్తు పత్రంతో ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ రెండు మాత్రమే జతపరచాలని అన్నారు.అధిక జిరాక్స్ లు తీసి ఇబ్బందులు పడుద్దని, కులఆదాయ ధ్రువీకరణ పత్రాలు కోసం మీసేవ సెంటర్ పొండి తిరువద్దని తెలిపారు. చెప్పామని ఒక ప్రకటనలో సమాచారం తెలిపారు. ఈ పథకం సమర్ధవంతంగా విజయవంతం అయ్యే విధంగా ప్రకటనలో తెలిపారు.

స్టేడియం స్థలం కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి ఇండోర్ స్టేడియం డెవలప్మెంట్ ఫోరమ్ వారు ఇండోర్ స్టేడియం కబ్జాలకు గురైతుందని,ఎంతమంది ప్రభుత్వ అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని స్టేడియం యొక్క స్థలాన్ని సర్వే చేయించి చుట్టూ ప్రహరీ నిర్మించాలని అలాగే క్రీడాకారులకు సరైన సదుపాయాలు లేక ఆట స్థలాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవడంలేదని స్టేడియం చుట్టూ క్రీడాకారులకు కావాల్సిన వాకింగ్ ట్రాక్ ,ఓపెన్ జిమ్ లాంటివి ఏర్పాటుచేసి క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో గుజ్జ పవన్ కుమార్,వలదాస్ రాము ,తాడూరి శ్రవణ్ ,గోవర్ధన్ పాల్గొన్నారు .